నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
సోమవారం, 23 ఫిబ్రవరి 2026
పేజీలు 15



## ప్రజల ఆస్తులకు రక్షణ ఎక్కడ?




02 పేజీలో

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్

నగరానికి చుట్టు విసర్తించి ఉన్న.. అనంతపురము అర్బన్, రూరల్ మండలాల పరిధిలోని.. ఇళ్ల పట్టాలు పొందిన పేదల ఇళ్ల నివేశ స్థలాలకు, కొనుగోలు చేసిన భూములకు రోజురోజుకు రక్షణ లేకుండా పోతుంది. ప్రధానంగా ఏ.నారాయణపురము, రుద్రంపేట, కక్కలపపల్లి కాలనీ, కురుగుంట, రాచానుపల్లి, కొడిమి, తదితర గ్రామ పంచాయతీల్లో దాదాపు 15 నుంచి 20 సంవత్సరాల క్రితం వివిధ కాలనీల్లో అనేక మంది పేదలు వేలాది మందికి అప్పటి రెవిన్యూ అధికారులు ఇళ్ల పట్టాలను అధికారికంగా పంపిణీ చేశారు.

- ఇళ్ల స్థలాలు వివరాలు, నకలు కాపిలు అడిగితే రెవిన్యూ రికార్డుల్లో లేవంటున్నారు?
- అక్రమార్కులతో చేతులు కలిపి..రికార్డుల్లో దిద్దుబాట్లు చేసేస్తున్నారా ?
- ఏమి చేయాలో దిక్కుతోచక కన్నీరుమున్నీరమవుతున్న బాధితులు

ఆ స్థలాల్లో కొందరు పేద ప్రజలు స్థొమత లేక ఇళ్లను కట్టులేక వదిలేశారు.. మరికొన్ని ప్రాంతాల్లో అనేక మంది పేద, సామాన్య ప్రజలు భవిష్యత్తులో తమ పిల్లల కోసం ఇళ్ల స్థలాల ను కొనుగోలు చేసుకుని.. పట్టాలు చేయించుకున్నారు. అయితే ఈ స్థలాల్లో ఎలాంటి నిర్మాణలు.. చేపట్టకుండా ఖాళీగా వదిలేశారు.గత నాలుగైదు సంవత్సరాలుగా నగరం రోజురోజుకు విసర్తిస్తుపోవడంతో.. శివారు ప్రాంతాల్లోని పేదలు ఇళ్ల పట్టాలు పొందిన స్థలాలను... ఖాళీగా ఉన్న.. ఇళ్లను..



## 10సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారం చేపడుతుంది

రాష్ట్ర ప్రజలు రాబోయే మరో 10 సంవత్సరాలు కూటమి ప్రభుత్వానికి అధికా రం చేపట్టేందుకు పట్టం కడతారని ఎమ్మెల్యే సురేంద్ర బాబు ధీమా వ్యక్తం చేస్తూ, జోష్యం చెప్పారు.

04

## జంతర్ మంతర్ అప్పారావు




అసలు ఇతను సివిల్ ఏఈ నా... లేదా కాంట్రాక్టర్ రా..!

విధుల చరిత్ర అంతటా అవినీతే

- ఆదాయానికి మించిన ఆస్తులతో అధికారుల వద్ద దర్పణం
- ఆస్తులకు బినామీలుగా ముగ్గురు
- సస్పెండై విధుల్లోకి వచ్చిన ఈ అధికారిపై విజిలెన్స్ పెడితే

ప్రతి పనికి ఓ రేటు పట్టుకోండి చూద్దాం

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్

ఆయన ఉద్యోగం అంతా జంతర్ మంతరే. అది కూడా ప్రతి పనికి ఓ రేట్ ఫిక్స్ చేసి మరీ వసూళ్ల పర్వం సాగిస్తున్నాడట. ఇతను చేసే వక్ర పనులకు ఓ ముగ్గురినీ బినామీలుగా పెట్టుకొని ఆదాయానికి మించిన ఆస్తులను కూడబెడుతున్నాడన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

03




ఆర్డీటి ఫైల్స్-5

## కష్టకాలంలోనూ పేదలని సంకల్పం...

- జీవితాలను శక్తివంతం చేస్తూ... భవిష్యత్తులను నిర్మిస్తూ... సమాజాలను మారుస్తూ...
- ఐదు దశాబ్దాల సేవ.. విశ్వాసానికి పునాది
- కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే రెట్టింపు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు..
- కరవు జిల్లా ప్రజల మొరను ఎన్‌డిఏ ప్రభుత్వం ఆలకించాలి..
- అనంత ప్రజల ముక్తకంఠ విజ్ఞప్తి..

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి

1969 లో ప్రారంభమైన గ్రామీణ అభివృద్ధి ట్రస్ట్ గ్రామీణ సమాజాల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం కృషి చేస్తోంది. కాలక్రమేనా ఇది ఒక విశ్వసనీయ అభివృద్ధి సంస్థగా ఎదిగి నేడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో తొమ్మిది ప్రాంతాలలో తన

04

### కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం సహకరిస్తే రెట్టింపు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు..

ప్రస్తుతం ఆర్డిటి తీవ్రమైన గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. కొన్ని లక్షల మంది జీవితాల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా స్పష్టమైన మార్పును తీసుకొచ్చిన.. తీసుకొస్తున్న.. ఆర్డిటి సంస్థకు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం సహకరిస్తే రెట్టింపు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం ద్వారా ఈ కరవు జిల్లా ప్రజలకు కల్పతరువుగా ఉంటుందని.. ముక్తకంఠంతో అనంత ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.







2025 మే 2న ప్రధాని మోడీ రాష్ట్ర పర్యటన సందర్భంగా నేటి దినపత్రిక సూర్య ప్రచురించిన ఆర్డిటి ఫైల్స్ కథనం..

## వీరాంజనేయ స్వామి రథోత్సవంలో టీడీపీనేత ధర్మతేజ



కుందుర్పి(మేజర్ న్యూస్) : మండల పరిధిలోని వడ్డిపాళ్యేం వీరాంజనేయ స్వామి జాతరలో టీడీపీ నాయకులు ధర్మతేజ్ అదివారం పాల్గొన్నారు. అంగరంగ వైభవంగా వడ్డేపాళ్యేంలో ప్రారంభమైన గుడిబండ వీరాంజనేయ స్వామి జాతరమహోత్సవ కార్యక్రమానికి స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు ఆహ్వానం మేరకు టీడీపీ నేత ధర్మతేజ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయకమిటీ వారు తెలుగుదేశంపార్టీ స్థానిక నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి ప్రత్యేకపూజ కార్యక్రమం లో పాల్గొన్న ఆయన రథోత్స వాని తిలకించారు. ఈ సందర్భంగా ఆయనను దుశ్శాలవ పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు తాహీర్ భాషా, కుందుర్పి చెరువు కట్ట సంఘం అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు,మాజీ వైస్ ఎంపీపీ రవి,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళను అరెస్ట్ చేసిన ఎస్ఐ లోకేష్ కుమార్



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వైసి పల్లి గ్రామ చివర్లో పేకాట ఆడుతున్నట్లు రాబడిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలసి దాడి చేసి, 9 మంది ముద్దాయిలను అదుపులోకి తీసుకుని రూ.22,600ల నగదు, 5మొబైల్ ఫోన్లు, 6ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్ ఆదివారం మీడియాకు తెలిపారు. జిల్లా ఎస్పీ జగదీశ్, కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, రూరల్ సీఐ నీలకంఠేశ్వర్ వారి ఆదేశాల మేరకు దాడులను చేపట్టామని ఆయన చెప్పారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కళ్యాణదుర్గం కోర్టు కు తరలించనున్నామని ఆయన తెలియజేశారు. మండల వ్యాప్తంగా ఎక్కడైనా సరే పేకాట, బిల్లాట, మట్కా ఆన్లైన్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు కానీ, అక్రమంగా ఇసుక, మట్టి తరలింపు వంటివి కొనసాగినట్లు తెలిస్తే 9490108374అనే నెంబర్ కు సమాచారాన్ని చేరవేయాలని ఆయన మండల ప్రజలను కోరారు.

## గంగాభవాని దేవస్థానంలో బహిరంగ వేలం

పుట్లూరు,మేజర్ న్యూస్ : తాడిపత్రి మండల పరిధిలోని గంగాదేవి పల్లి గ్రామ సమీపంలో వెలసిన ఎర్రగుడి గంగాభవాని దేవస్థానంలో ఈనెల 27 న శుక్రవారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వేలం నిర్వహణ వివరాలను తెలియజేశారు. గంగాభవాని దేవస్థానంలో టెంకాయలు విక్రయమునకు హక్కు, తలనీలాల సేకరించు హక్కు, వసతి గదులు, సప్లయర్ సామాన్లు బాడుగకు ఇచ్చుకుని హక్కు, హోటల్ నిర్వహించుకొనుటకు హక్కు కోసం రూ. 50 వేలు, ఐస్ క్రీమ్, చెరుకు రసం, గాజులు, బొమ్మలు విక్రయించు హక్కు కోసం 10 వేలు ముందుగా డిపాజిట్ చెల్లించి వేలం లో పాల్గొనవచ్చని ఈ.వో తెలిపారు. ఈ బహిరంగ వేలం దేవస్థానం ఆవరణంలో దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో 27 న శుక్రవారం మ.1గం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈవో తెలిపారు.

## కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వైసిపి నాయకులు రచ్చబండ కార్యక్రమం



శెట్టూరు, మేజర్ న్యూస్ : కనకురు గ్రామ పంచాయితీ నందు ఉన్న నాలుగు గ్రామాలు కలిపి కనకూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగనన్న ఆదేశాలతో కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య సూచనల మేరకు రచ్చబండ కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పలు సమస్యలను లేవనెత్తి కూటమి ప్రభుత్వాన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావేరి వెంకటేశులు, ఎంపీటీసీ నాగమణి ప్రహల్లాద, వైస్ సర్పంచ్ వి మాధవయ్య, బిసి సెల్ తాలూకా అధ్యక్షులు వాల్మీకి విజయ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు కే సిద్ద లింగప్ప, ఈడిగ కిష్టప్ప, వీర నాగప్పు, ఉప్పల్ క్రిష్టప్ప, ఎస్ కె అంజి, బి శివన్న జి తిప్పేస్వామి, చెవులూరి నాగరాజు, రంగప్ప మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ప్రజల ఆస్తులకు రక్షణ ఎక్కడ ?

» మొదటి పేజీ తరువాయి



కొందరు అక్రమార్కులు.. తహశీల్దార్ కార్యాలయాల్లోనే పనిచేసే.. కొందరు అవినీతి రెవిన్యూ అధికారులు, సిబ్బందితో చేతులు కలిపి.. వేల రూపాయలు నుంచి లక్షల రూపాయిల వరకు దండుకుని..రికార్డులనే తారుమారుచేసి.. డబ్బులు ఇచ్చిన వాళ్లకే అనుకూలంగా.. రికార్డుల్లో దిద్దుబాట్లు చేసేస్తున్నారు. ఇటీవల కాలంలో అనేక అక్రమాలు రోజురోజుకు బయటకు వస్తున్నాయి. ఇటీవల నారాయణపురము పంచాయతీలోని ఇందరమ్మ కాలనీకి ఓ మహిళ తనకు 2008లో ఇంటి పట్టాను రెవిన్యూ అధికారులు మంజూరు చేశారని, ప్రస్తుతం ఆ స్థలాన్ని తనకు అప్పు ఇచ్చిన వ్యక్తి..కొందరి సహాయంతో.. ఇంటి పట్టాను తన పేరు మీదకు మార్చేసుకుని...మా ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్నారని..తనకు న్యాయం చేయాలని అర్బన్ తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి..రెవిన్యూ అధికారులను కోరింది. అయితే అక్కడ రెవిన్యూ అధికారులు... మీ ఇంటి స్థలంకు ఇంటి పట్టా అసలు రెవిన్యూ రికార్డుల్లో లేదని తెలిచెప్పారు. దీంతో బాధితురాలు ఏమి చేయాలేక దిక్కుతోచక కన్నీరుమున్నీరుగా విలపించింది. ఇంటి పట్టా ఆధారంగానే.. స్థలంపై హౌసింగ్ లోను తీసుకున్నానని. ..రెవిన్యూ రికార్డుల్లో లేకపోతే.. హౌసింగ్ లోను ఎలా మంజూరు చేస్తారని ఆమె ప్రశ్నిస్తూ ఆవేదన వ్యక్తం చేసింది. నగరంలోని కృపానందనగర్కు చెందిన ఓ యువకుడు తమ తల్లి పేరు మీద ఉన్న ఇంటి స్థలంకు పట్టా నకలు ఇవ్వాలని అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో ఆర్జీ ఇచ్చారు.. దాదాపు 13 రోజులు పాటు... రెవిన్యూ అధికారులు కార్యాలయం చుట్టు తిప్పుకున్నారు. ఇలా అనంతపురము అర్బన్, రూరల్ మండలంలోని తహశీల్దార్ కార్యాలయాల్లోని రెవిన్యూ రికార్డుల్లో పేద, మధ్య తరగతి ప్రజలు కష్టార్జీతంతో కొనుగోలు చేసిన..ఆస్తులపై రక్షణపై లేకుండా పోతుండటంతో.. ప్రజలు ఎంతోఅభద్రత భావాన్ని ఎదర్కొంటున్నారు. నిత్యం ఎవరో..ఒకరు తమ ఇంటి నివేశ స్థలాన్ని కబ్జా చేశారని, ఇంటి పట్టాకు నకిలీ పట్టాను మార్చేసుకున్నారనే.. ఫిర్యాదులు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు అనంతపురము అర్బన్, రూరల్ మండలాల్లోని ప్రజల ఇళ్ల స్థలాలు, భూముల అక్రమాణపై వచ్చే ఫిర్యాదులను పక్కాగా విచారించి... అర్హులైన బాధితులకు న్యాయం చేసి... అక్రమాలకు కారణమైన రెవిన్యూ అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## “ రైల్వే వాణిజ్య విభాగం వెటరన్ ల ఆత్మీయ సమ్మేళనం..”



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు డివిజన్ పరిధిలో కమర్షియల్ విభాగంలో సుదీర్ఘ కాలం పనిచేసి పదవీ విరమణ చేసిన వెటరన్ సిబ్బంది దాదాపు రెండు దశాబ్దాలకు ఆనందోత్సాహాల మధ్య కలుసుకున్నారు. స్థానిక రైల్వే కమర్షియల్ విభాగంలో దశాబ్దాలుగా కలిసి మెలిసి పనిచేసి పదవీవిరమణ అనంతరం వివిధ ప్రాంతాలలో స్థిరపడిన తమ సహచరులందరు ఆదివారం స్థానిక ఓ ప్రైవేట్ పాఠశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా తమ తమ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అలనాటి తమ తమ అనుభవాలను గుర్తు చేసుకున్నారు. రిటైర్డ్ చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, ఎన్.ఎస్.యండి.హుస్సైన్ ప్రభుతులు ప్రత్యేక చొరవ తీసుకుని ఏర్పాటు చేసిన ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో కమర్షియల్ విభాగంలో పనిచేసిన సిబ్బంది కృపమ్మ, షనేనాజ్,హేమావతి, జమెలాబేగం,క్రిష్ణమూర్తి, ప్రవీణ్,దుర్గప్ప,మోహన్, ప్రకాశరావు,జయరాజ్, లక్ష్మీనారాయణ, మహబూబ్,దావూద్,అన్వరుల్ హక్, కిమినాయక్, యలియా, ప్రభుదాస్, ఇన్నయ్య,శేషయ్య, సురేష్, సుశీల్ కుమార్ గుప్తా,శ్రీనివాసులు, సూర్యనారాయణ, స్థానికులు, స్థానికేతరులు దాదాపు అరవై మందికి పైగా రిటైర్డ్ రైల్వే కమర్షియల్ విభాగం సిబ్బంది పాల్గొని అలనాటి తమ తమ మధుర క్షణాలను, మధురానుభూతులను నెమరు వెసుకున్నారు. ఈసందర్భంగా 70 వసంతాలు పూర్తి చేసుకున్న మహిళలకు, 75వసంతాలు పూర్తి చేసుకున్న పురుషులకు, ఆత్మీయ సత్కారం చేశారు.

## ప్రజా సమస్యలకు ప్రత్యక్ష వేదిక, రచ్చబండలో స్పందించిన నాయకత్వం



బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ : వై కా పా అధినేత జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,నియోజకవర్గం సమన్వయకర్త తలారి రంగయ్య చూచనల మేరకు,మండలం ముప్పలకుంట గ్రామం కమిటీ సభ్యులు గ్రామంలో ఉండే సమస్యలను చర్చించి సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని ఈరోజు జనం మాట జగన్ బాట రచ్చబండలో చర్చించి ప్రభుత్వాన్ని అధికారులు తక్షణమే పరిష్కారం చేయాలని ప్రధానంగా. ఇంటి స్థలాలు కొనిచ్చి హౌసింగ్ ఏర్పాటు చేయాలి, గ్రామ చివరి నుండి గొల్లల దొడ్డి కి సిసి రోడ్డు ఏర్పాటు 250 మీటర్లు. ముప్పలకుంట నుండి బొమ్మగానపల్లికి తారు రోడ్డుకి వేయించాలి. అక్కడ సచివాలయము బ్యాంకు ఉన్నందువలన కోరడం జరిగింది. రజకులకు ధోబి ఘాట్ నీటి వసతి కల్పించాలని వారికి బోరు సహాయం అందించాలని కోరడం జరిగింది. గ్రామంలో డ్రైనేజ్ ఏర్పాటు చేయించాలని కోరడం జరిగింది ఈ ఐదు అంశాలు వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. గ్రామ అధ్యక్షుడు రవికుమార్ పెద్దనల్లప్ప ఎస్సీ సెల్ అధ్యక్షులు జానీ,ఓబులేష్, డి. రమేష్,నాగేంద్ర,బొమ్మన్న, వన్నూరు స్వామి, వై.రమేష్ మా లక్ష్మి,అక్కమ్మ,మల్లన్న రజినమ్మ చంద్రకళ బీసీ నారాయణస్వామి తదితరులు రచ్చబండ కార్యక్రమానికి పాల్గొన్నారు.

## హనిమిరెడ్డి పల్లి విద్యార్థికి వక్తృత్వ పోటీలో మొదటి బహుమతి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అనంతపురం ఎస్ఎస్బిఎన్ డిగ్రీ కళాశాలలో ఆదివారం జరిగిన అనంత బాలోత్సవం కార్యక్రమంలో ఎంపీయుపి స్కూల్ హనిమిరెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులు అయిన లక్ష్మీ ప్రియా సీనియర్ విభాగం వక్తృత్వం పోటీలో మొదటి బహుమతి సాధించింది. అలాగే బి వెన్నెల వక్తృత్వము జూనియర్ తెలుగు విభాగం పోటీలో జిల్లా స్థాయిలో రెండవ బహుమతి, అలాగే విచిత్ర వేషధారణలో నేహా రెండవ బహుమతి సాధించారు. వీరితోపాటు శనివారం జరిగిన ఏకపాత్రాభినయం పోటీలో తేజస్విని మొదటి బహుమతి సాధించినది మొత్తంగా నాలుగు కేటగిరీల్లో విద్యార్థులు బహుమతులు సాధించడంతో ఎంఈఓలు గోవిందరాజులు, హరికృష్ణ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసమూర్తి విద్యార్థులను అలాగే గైడ్ టీచర్ అయిన వి అర్జున్ అభినందించారు. సహోపాధ్యాయులు మరియు గ్రామస్తులు తల్లిదండ్రులు అందరూ కూడా విద్యార్థుల విజయం పట్ల తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

## బీటీ రోడ్డు నిర్మాణమునకు భూమి పూజ



రొద్దం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాచూరు గ్రామం నుండి జక్కల చెరువు గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణమునకు తెదేపా నాయకులు భూమి పూజ చేశారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు కోటి రూపాయల నిధులతో బీటీ రోడ్డు ప్రారంభిస్తున్నామని తెదేపా సీనియర్ నాయకుడు మాధవ నాయుడు తెలిపారు. గ్రామస్తులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలో మట్టి తొలగింపు





బొమ్మనహాల్ మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు గ్రామంలో ఆదివారం డ్రైనేజీలో ఉన్న మట్టిని మురికి నీరుని తొలగించారు, డ్రైనేజీలో ఉన్న చెత్త చెదరని తొలగించడంతో ప్రజల హర్షం వ్యక్తం చేశారు. ఈ మురికి కాలువ వలనదోమలకు నిలయంగా ఉండేది. డ్రైనేజ్ శుభ్రం చేయడంతో దోమ లు లేకుండా చేశారు. జెసిబి తో పనులు చేపట్టి డ్రైనేజీను పూర్తిగా శుభ్రం చేశారు.








# జనం మాట జగనన్న బాట రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎంపీ

### జూమ్ మీటింగ్ డిజిటల్ రచ్చబండ నిర్వహించాం
### - రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి

### రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జూమ్ మీటింగ్
### - పరిశీలకులు మహేందర్ రెడ్డి

### ఆర్డిటి సంస్థకు అనుమతులు మంజూరు చేయాలి
### - సిఈసీ సభ్యులు ఉమామహేశ్వర నాయుడు

### పోతిరెడ్డిపాడు ఎత్తిపోతల పథకానికి పూర్తి మద్దతిస్తాం - మాజీ ఎంపీ

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టాత్మకంగా చేపట్టిన జనం మాట జగనన్న బాట రచ్చబండ కార్యక్రమం కళ్యాణదుర్గం నియోజకవర్గం, బ్రహ్మసముద్రం మండలం, నాగిరెడ్డి పల్లి గ్రామంలో రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా జూమ్ మీటింగ్ ద్వారా డిజిటల్ రచ్చబండ కార్యక్రమాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు మహేందర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, సిఈసి ఉమామహేశ్వర నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా నాగిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జనం మాట జగనన్న బాట రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. గ్రామాలలో ప్రజా సమస్యలను మౌలిక సదుపాయాలను ప్రాంతీయ అభివృద్ధిపై సుదీర్ఘ ప్రణాళికను ఏర్పరచడానికే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. పోతిరెడ్డిపాడు ఎత్తుపోతుల పథకానికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేశామన్నారు. ప్రాజెక్ట్ పనులను త్వరగా పూర్తిచేసి రాయలసీమకు శాశ్విత సాగు తాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని మాజీ ఎంపీ తలారి రంగా డిమాండ్ చేశారు. జిల్లాలోని పేదల సంక్షేమం కోసం సామాజిక సేవా సంస్థ అయినటువంటి ఆర్డిటి సంస్థకు అనుమతులు వెంటనే మంజూరు చేయించి గ్రామీణ అభివృద్ధికి, గ్రామీణ ప్రజల సేవలకు నిరంతరం సేవలందించేందుకు ఆర్డిటి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఉమామహేశ్వర్ నాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

స్థానిక చెరువులు కుంటలను నింపి వర్షపు నీటి నిల్వ చేయడం ద్వారా రైతులకు సాగునీటి ఇబ్బంది లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని రచ్చబండ కార్యక్రమంలో ప్రజలకు కావాల్సిన వసతులపై తీర్మానాలు చేసినట్లు నియోజకవర్గ పరిశీలకులు మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. జూమ్ మీటింగ్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం తో ప్రజా సమస్యలను, ఈ కార్యకర్తలకు ఉత్సాహం పరిచే విధంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. జనం మాట జగనన్న బాట కార్యక్రమాన్ని ఎంతో పటిష్టాత్మకంగా ఏర్పాటుచేసి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని మాజీ ఎంపీ తలారి రంగయ్య బహిరంగ సభలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జంతర్ మంతర్ అప్పారావు

▸▸ మొదటి పేజీ తరువాయి

గతంలో అవినీతి చేసి సస్పెండ్ అయినా ఈ అధికారిలో మార్పు రాలేదని యధా రాజా కదా ప్రజా అన్నట్లుగా ఆయన పైనున్న కొందరు ఉన్నత అవినీతి అధికారులను చూసుకొని ఈ విధంగా ఈ అధికారి రెచ్చిపోతున్నాడని తెలిసింది. అయితే ఆపై అధికారులు ఎందుకు ఇతనిపై చర్యలు తీసుకోలేదు, కనీసం విచారణ కూడా చేయలేదని మేజర్ న్యూస్ పరిశీలన చేయగా అక్రమాస్తుల దర్పాన్ని వారి వద్ద ప్రదర్శించి మెప్పు పొందుతున్నాడని తెలిసింది. ఈ జంతర్ మంతర్ అప్పారావు వివరాల్లోకెళ్తే...

**అనంతపురం జిల్లా విద్యుత్ శాఖలో**

సివిల్ ఏఈ గా అప్పారావు కొనసాగుతున్నాడని తెలిసింది. కొన్ని పనుల్లో ఈయనే బినామీలను పెట్టుకొని కాంట్రాక్టర్ గా అవతారం ఎత్తరని తెలుస్తుంది. కొన్ని సందర్భాల్లో **ఈయన ఏఈ నా, కాంట్రాక్టర్ రా** అన్న సందేహం కూడా అక్కడ పనిచేసే ఉద్యోగుల్లో కలుగుతోంది. అసలు ఈయన ఎన్ని సంవత్సరాల నుంచి ఇక్కడ ఉన్నాడు ఇతను తప్ప విద్యుత్ శాఖ కి ఎవరు లేరా? గతంలో ఈయన బిల్లులు చేసినప్పుడు నుంచి ఇప్పటివరకు ఎంత మేరకు చేశాడు. ఒక్కొక్క పనికి ఒక రేట్ ఫిక్స్ అప్పుడప్పుడు కొందరి సంతకాలు ఇతనే చేస్తున్నారని కూడా తెలుస్తుంది. ఈ సారు ప్రయాణం సాయి నగర్ లో నివాస ఉంటూ కొన్ని రోజుల తర్వాత ఆ ఇంటిని కొనుగోలు చేయడం, మొదలు ఈ అధికారికి వాహనాలు ఉన్నప్పుడు మెటీరియల్ బయట అమ్మడం జరిగిందనీ, తిరుపతి సీఎం డి, విద్యుత్ శాఖ ఎస్సీ, ఏపీ టి ఎస్ విజిలెన్స్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపితే మరెన్నో విషయాలు వెలుగు చూసే అవకాశం ఉందని సొంత శాఖ సిబ్బంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ అధికారికి సంబంధించిన మరో విశ్లేషణాత్మక కథనాన్ని మేజర్ న్యూస్ వివరించే ప్రయత్నం చేస్తుంది.

# శ్రీ బడప్పస్వామి వీర భూమికి పాదయాత్రగా నరసాపురం యాదవులు



### ఈ జాతర 12 సంవత్సరాలకు ఒకసారి మూడు రోజులు పెద్ద దేవర జాతర

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నరసాపురం గొల్లల దొడ్డికి చెందిన యాదవ భక్తులు శ్రీ ఎల్లమ్మ దేవస్థానం నందు పూజలు నిర్వహించి అక్కడ నుండి రామ సాగరం సమీపంలో (దాదాపు 23 కిలోమీటర్లు) ఉన్న (బూదిగుమ్మ) సమీపంలో శ్రీ బడప్పస్వామి వీర భూమికి ప్రతిమ ను ఊరేగింపుగా మండు ఎండలో పాదయాత్రతో యాదవ భక్తులు ఆదివారం బయలుదేరారు. సాయంత్రం రామసగరం గ్రామానికి చేరుకొని ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని బూదిగుమ్మకు కు చేరుకోవడం జరుగుతుంది. సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు దేవున్ని పెన్నా నది వద్దకు తీసుకు వెళ్లి జల్ది పూజల ముగించుకుని తిరిగి ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి పూజలు నిర్వహించి శ్రీ బడప్ప స్వామి వీరభూమికి బయల్దేరి వెళ్లి వీరు భూమి దగ్గర పూజా కార్యక్రమం ముగించుకొని రామసాగరం మీదుగా నరసాపురంకు బయలుదేరి రావడం జరుగుతుంది. మంగళవారం ఉదయం 6 గంటలకు నరసాపురం చేరుకొని అనువైన ప్రదేశంలోదేవుళ్ళను కూర్చోబెట్టి, మధ్యాహ్నం వేదవతి నదిలో జల్ది పూజ ముగించుకొని సాయంత్రం 6 గంటలకు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పెద్ద దేవర జాతరముగుస్తుందని యాదవ సోదరులు తెలిపారు. ఈ జాతర 12 సంవత్సరాలకు ఒకసారి వస్తుందని, ఈ జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకుంటామన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జెల్లిపల్లి గ్రామానికి చెందిన డీలర్ అక్కులప్ప ఆహ్వానం మేరకు పెద్దపల్లి శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన జయలక్ష్మి వెడ్స్ రాయల రవిల వివాహ వేడుకకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఎన్ఐసీ ఏజెంట్ కె.శివణ్ణ మృతి



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం, గుమ్మగట్ట మండలం గోనబావి వద్ద ఆదివారం మద్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాయదుర్గం పట్టణం రాజీవ్ గాంధీ కాలనీకి చెందిన కొండాపురం దుగ్గన్న కుమారుడు కొండాపురం శివణ్ణ (55) మృతి చెందారు. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు మధ్యాహ్నం వేళ వృత్తి పరమైన ఎల్ఐసీ ఏజెన్సీ పనిమీద గుమ్మగట్ట మండలానికి తన ద్విచక్ర వాహనంలో బయలు దేరాడు. గోనబావి వద్ద ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ఘటనలో కొండాపురం శివణ్ణ రోడ్డుపై పడగా తలకు బలమైన గాయం కావడంతో అధిక రక్తస్రావం జరిగింది. గమనించిన స్థానికులు శివణ్ణ కు సపర్యలు చేసి, హుటాహుటిన 108 వాహనంలో రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మార్గమధ్యలోనే మృతి చెందినట్లు నిర్ధారించారు. కాగా శివణ్ణ కు భార్య విజయనిర్మల, ఇద్దరు కూతుళ్ళు, ఒక కుమారుడు ఉన్నట్లు బంధువులు తెలిపారు. సంతానం ముగ్గురికి వివాహాలు జరిగాయన్నారు. గత 30 సంవత్సరాలకు పైగా శివణ్ణ జీవిత భీమా సంస్థ (ఎల్ఐసీ ) లో ఏజెంట్ గా పని చేస్తున్నట్లు బంధువులు తెలిపారు. శివణ్ణ మృతి వార్త తెలుసుకున్న కుటుంబసభ్యులు, బంధువులు, ఎల్ఐసీ అధికారులు, సిబ్బంది, మిత్రులు శివణ్ణ మృతదేహం చూసి కన్నీటి పర్యంతమయ్యారు.

# ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సాయం



యాడికి, మేజర్ న్యూస్ : రాయలచెరువుకు చెందిన పవన్ కుమార్ ఆచారి కుమారుడు చైతన్య కుమార్ గుత్తి గేట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు కంప్యూటర్ సైన్స్ ఏఐ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కాలేజీకి చెల్లించాల్సిన ఫీజు పదివేల రూపాయలు ఆర్థిక పరిస్థితుల వలన కట్టలేనందున కాలేజీ యాజమాన్యంతో మాట్లాడి 10,000 రూపాయలు ఫోన్ పే ద్వారా చెల్లించి అబ్బాయి చదువు ఖర్చుల కోసం 5000 రూపాయలు అందజేయడమైనది. చైతన్య తండ్రి రాయలచెరువులో కార్పెంటర్ గా పని చేసేవాడు అతని అనారోగ్య కారణాల వలన తన వృత్తిని కొనసాగించలేని పరిస్థితులలో కుమారునికి ఫీజు కట్టలేను కాలేజీ వదులుకోమని చెప్పడమైనది. చదువు పట్ల చైతన్యకు మంచి ఆసక్తి ఉన్నప్పటికీ, ఒక ప్రక్క కాలేజీలో ఫీజు కట్టమని ఒత్తిడి చేస్తుండగా ఆ సమయంలో గతంలో సిఆర్పి గా పని చేసిన ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్ యాదవ్ అతని భార్య పార్వతి స్టూడెంట్ అయినందున ఆ చనువుతో వెంటనే మేడమ్ కి ఫోన్ చేసి తన ఆర్థిక పరిస్థితిని వివరించి ఫీజు కట్టడానికి సహకరించాలని కోరడమైనది. పార్వతి తన ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని అనంతపురంలో ఉన్న అన్న కుమారుడు కనుగొండ్ల హేమంత్ కుమార్ కు తెలుపగా అతడు 10,000 అతని స్నేహితుడు హర్షవర్ధన్ రెడ్డి 5000 రూపాయలు మొత్తం 15000 రూపాయలు పంపడమైనది. వీరి తరపున ఈ దంపతులు చైతన్య అతని తండ్రికి అందజేస్తూ భవిష్యత్తులో చదువు రీత్యా మా సహాయ సహకారాలు అందిస్తామని ఎన్ని కష్టాలు వచ్చినా ఎదుర్కొని చదువు మాత్రం ఆపవద్దని వారి ఇరువురికి ధైర్యాన్ని చెప్పి పంపడమైనది.

## బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా మా క్లయింటు అయిన నెట్టెం సోమశేఖర్ నాయుడు తండ్రి నెట్టెం చెన్నయ్య శివానగర్ ఎల్లనూరు రోడ్డు తాడిపత్రి అనువారి పేరుమీదట గల ఒరిజినల్ విక్రయ పత్రము Bearing No: 2594/2016 కి సంబంధించిన లింక్ డాక్యుమెంట్ ఒరిజినల్ పత్రాలు Bearing No: 4664/2013, 1399/2012, 8265/2010 సంబంధించిన డాక్యుమెంట్స్ మా క్లైంట్ దారుడు గన్నె వారి పల్లి కాలనీలో జిరాక్స్ సెంటర్ కు వెళ్లి జిరాక్స్ చేయించుకుని వస్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఆ విషయంగా రాజశ్రీ తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ నందు 20-02-2026 వ తేదీన ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు MLD012600636719గా నమోదు అయినది. అందువలన సదరు లింక్ డాక్యుమెంట్ పత్రము ఎవ్వరికైనను లభించిన యెడల మాకుగాని, మా కక్షిదారునికి గాని అందజేయవల్సిందిగా కోరుచున్నాము.

**విషయం తెలియ పరచవలసిన నంబర్లు * 8096066120,**
**నెట్టెం సోమశేఖర్ నాయుడు * 9440985436, యం. కృష్ణమోహన్**

ఇట్లు

**ఎం. కృష్ణమోహన్. M.A.B.L**
**యమ్.మధువీణ, న్యాయవాదులు. తాడిపత్రి-515411**

## వేడుకగా శ్రీ గురు సిద్ధావదూతల రథోత్సవం





ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని నింబగల్లు గ్రామంలో వెలసిన శ్రీ గురు సిద్ధావదూతల రథోత్సవం స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం పాల్గుణ మాసం పంచమి ఆదివారం సాయంత్రం అశేష భక్తజన సందోహం నడుమ కనుల పండువగా సాగింది. గ్రామ ప్రజలు, భక్తాదుల సమక్షంలో ఏడవ పీఠాధిపతులు శ్రీ గురు సిద్ధప్ప స్వామి అవధూతకు విశేష పూజలు చేశారు. అంతకు మునుపు ఉదయాన్నే శ్రీ భగలాముఖీ అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. నిర్దేశిత సమయం సాయంత్రం 4.15 నిమిషములకు శ్రీ గురు సిద్ధావధూతల స్వామి, శ్రీ భగలాముఖీ అమ్మవారి ఉత్సవమూర్తులను మహా రథం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. తదుపరి ఉత్సవమూర్తులను రథంలో కొలువుదీర్చి గ్రామ పురవీధుల వెంబడి శివాలయం వరకు లాగారు. తిరిగి రథాన్ని మఠం ప్రాంగణం వరకు లాగి యధాస్థానానికి చేర్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు, భక్తాదుల సమక్షంలో రాత్రి 7.30 నిమిషములకు కోలాహలంగా లంకా దహనం జరిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నియోజకవర్గ నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## 10సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారం చేపడుతుంది

### 29మందికి 42 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ బాధితులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని చెప్పులు వేసుకుని ప్రదర్శించడం దుర్మార్గం**

**వైసిపి పార్టీని కనుమరుగు చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు - ఎమ్మెల్యే**

**సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిలను చైర్మన్లుగా జగన్ నియమించి హిందువులను కించపరిచారు**

**పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నాం - ఎమ్మెల్యే**

కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రజలు రాబోయే మరో 10 సంవత్సరాలు కూటమి ప్రభుత్వానికి అధికారం చేపట్టేందుకు పట్టం కడతారని ఎమ్మెల్యే సురేంద్ర బాబు ధీమా వ్యక్తం చేస్తూ, జోష్యం చెప్పారు. పట్టణం లోని ప్రజా వేదికలో 29 మంది బాధితులకు దాదాపుగా 42 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే సురేంద్రబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ పవిత్రమైన శాసనమండలి లో వైసీపీ నాయకులు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని కాళ్లకు చెప్పులు వేసుకొని ప్రదర్శించడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తిరుమల దేవస్థానం చైర్మన్లుగా వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిలను నియమించి, హిందువుల మనోభావాలను కించపరిచేందుకే జగన్ కుట్ర పద్దారని ఎమ్మెల్యే మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీలకు అతీతంగా బాధితులకు అండగా నిలిచి రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయడంతో ఎంతోమంది అభాగ్యులను కూటమి ప్రభుత్వం ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా నేరుగా ప్రభుత్వమే పూర్తి స్థాయిలో భరించేలా, ముందుగా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంద న్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన బడ్జెట్ పారదర్శంగా బడ్జెట్ను ఆమోదించిందన్నారు. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉండి ప్రజా సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వం పెద్దల శ్రమ ప్రజలు గుర్తించి రాబోయే 10 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. నెలలో రెండుసార్లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లను పంపిణీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న బాధితులు కూటమి పెద్దలకు, ఎమ్మెల్యే సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కష్టకాలంలోనూ సడలని సంకల్పం...

### మహిళా సాధికారత- స్వరం నుంచి నాయకత్వం వరకు



2024-25 లో 90,536 మంది మహిళలు 8,160 స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామూహిక శక్తిని అనుభవిస్తున్నారు. ఈ సంఘాలు మహిళలకు పొదుపు అలవాటు,రుణ సదుపాయాలు మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం కూడా అందిస్తున్నాయి. గ్రామ సభల్లో మాట్లాడే ధైర్యం కుటుంబ నిర్ణయాలలో భాగస్వామ్యం ఇప్పుడు అనేక మహిళల జీవితాల్లో కనిపిస్తున్న మార్పు.

మహిళల సమస్యలకు స్పందిస్తూ ఆర్డిటి 21 కౌన్సిలింగ్ కేంద్రాలను నిర్వహిస్తోంది. ప్రతి సంవత్సరం సుమారు 7,000 మంది మహిళలు ఆశ్రయ గృహ సేవలను పొందుతున్నారు. అదనంగా, సహకార బ్యాంకుల ద్వారా 8,355 మంది మహిళలు సభ్యులుగా ఆర్థిక కార్యకలా పాల్లో పాల్గొంటున్నారు. ఈ చర్యలు మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలపరుస్తున్నాయి.


(మొదటి పేజీ తరువాయి)

కార్యకలాపాలను విస్తరించింది. ప్రస్తుతం 152 రెవెన్యూ మండలాలు, 3,906 గ్రామాలు ఆర్డిటి పరిధిలో ఉన్నాయి. సుమారు 4.5 లక్షల కుటుంబాలు, 19 లక్షలకు పైగా ప్రజలు ఈ కార్యక్రమాల ద్వారా ప్రత్యక్ష లబ్ధి పొందుతున్నారు. ఆర్డిటి అభివృద్ధిని కేవలం ఆర్థిక మార్పుగా మాత్రమే చూడదు. అది గౌరవప్రదమైన జీవనానికి దారి చూపే ప్రక్రియగా భావిస్తుంది. లింగ సమానత్వం, సమాజ భాగస్వామ్యం, భాగస్వామ్య సంస్థలతో సహకారం వంటి అంశాలను సమగ్రంగా కలిపి అమలు చేయడం సంస్థ ప్రత్యేకత. మార్చి 2024 నాటికి 2,200 మంది సిబ్బందితో సంస్థ ముందుకు సాగుతోంది. వారిలో 51.4 శాతం మహిళలు ఉండటం, సంస్థలోనే సమానత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తోంది.

### క్రీడల ద్వారా అభివృద్ధి అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ..



యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఆర్డిటి అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ ద్వారా క్రీడలను ప్రోత్సహిస్తోంది. 2024-25 లో మొత్తం 16,425 మంది పిల్లలు పది క్రీడా విభాగాలలో పాల్గొన్నారు. వారిలో 59 శాతం బాలికలు, 41 శాతం బాలురు ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బాలికల అధిక భాగస్వామ్యం ఒక సానుకూల మార్పును సూచిస్తోంది. ఈ కార్యక్రమంలో 88 మంది పిల్లలు నివాస శిక్షణ పొందుతున్నారు. అభివృద్ధి కేంద్రాల ద్వారా 1,048 మంది పిల్లలు, గ్రామ స్థాయి కేంద్రాల ద్వారా 10,954 మంది పిల్లలు, పాఠశాల అవుటచ్ ద్వారా 4,335 మంది పిల్లలు లబ్ధి పొందారు. క్రీడలు ఇప్పుడు గ్రామీణ పిల్లలకు కొత్త అవకాశాలను తెరుస్తున్నాయి. ముఖ్యంగా బాలికలకు ఇది సమాన హక్కుల వైపు ఒక శక్తివంతమైన అడుగు పడుతోంది.





### సమగ్ర అభివృద్ధి - ప్రతి రంగంలో మార్పు

మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ, క్రీడలతో పాటు ఆర్డిటి ఆరోగ్యం, విద్య, దివ్యాంగుల చేర్పు, నివాస అభివృద్ధి, సమాజ భాగస్వామ్యం వంటి రంగాల్లో కూడా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఒక రంగంలో వచ్చిన అభివృద్ధి మరో రంగాన్ని బలోపేతం చేస్తుందని సంస్థ నమ్ముతుంది. మహిళ ఆదాయం పెరిగితే కుటుంబ పోషణ మెరుగుపడుతుంది. నీటి వనరులు సంరక్షితమైతే రైతు భవిష్యత్తు సురక్షితం అవుతుంది. పిల్లలకు అవకాశాలు లభిస్తే గ్రామ సమాజం అభివృద్ధి చెందుతుంది.

### పర్యావరణం.. జీవనోపాధి, భూమికి బలం, రైతుకు భరోసా..

వర్షాభావ ప్రాంతాల్లో నీటి సంరక్షణ జీవనాధారం. 2024-25 లో ఆర్డిటి 5,184 నీటి సంగ్రహణ నిర్మాణాలను బలోపేతం చేసింది. దీని వల్ల 35,798 మంది రైతులకు సాగునీటి సదుపాయం మెరుగుపడింది. ఉద్యానవనాల అభివృద్ధి కార్యక్రమాల కింద 37,436 హెక్టార్లలో తోటల సాగు ప్రోత్సహించబడింది. 755 కిలోమీటర్ల మేర అవెన్యూ తోటలు నాటబడ్డాయి. 6,281 హెక్టార్ల నిర్జీవ గుట్టలపై అటవీకరణ చేపట్టబడింది. అదనంగా 735 హెక్టార్లలో సామాజిక అటవీ కార్యక్రమాలు అమలు చేయబడ్డాయి.

పర్యావరణ పరిరక్షణతో పాటు ఆదాయం పెరగడం ఈ కార్యక్రమాల ముఖ్య లక్షణం. మహిళలు కూడా ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని కుటుంబ ఆర్థిక స్థిరత్వాన్ని పెంచుతున్నారు.



### ముగింపు గణాంకాలకంటే గొప్పది విశ్వాసం

2024-25 సంవత్సరం ఆర్డిటి సేవా ప్రయాణంలో మరో ముఖ్యమైన మైలురాయి. 4.5 లక్షల కుటుంబాలు, 19 లక్షల మంది ప్రజల జీవితాల్లో మార్పు కనిపిస్తోంది. 2,200 మంది సిబ్బంది, అందులో 51.4 శాతం మహిళలు, ఈ ప్రయాణానికి బలమైన ఆధారం.

గణాంకాలు విస్తృతిని చూపిస్తే ప్రజల మాటలు మార్పు లోతును తెలియజేస్తాయి. ఆత్మవిశ్వాసం పెరిగిన మహిళ, భరోసా పొందిన రైతు, కలలు కనగలిగిన బాలిక - ఇవే ఆర్డిటి యొక్క నిజమైన విజయ సూచికలు. సంస్థ తన ధ్యేయం, దృష్టి విలువలను మార్గదర్శకంగా తీసుకుని గ్రామీణ సమాజాల్లో గౌరవప్రదమైన జీవనానికి మార్గం వేస్తోంది. అభివృద్ధి అంటే కేవలం నిర్మాణాలు కాదు అది మనుషులలో ధైర్యం, నమ్మకం, గౌరవం పెంచడమనీ ఆర్‌డిటి ఆ మార్పు ప్రయాణాన్ని కష్టకాలంలో కూడా సడలని సంకల్పంతో నిరంతరం కొనసాగిస్తోంది.

# నాగాభరణం వాహనంపై దర్శనమిచ్చిన చంద్రమౌళీశ్వరుడు





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములో ఆధ్యాత్మిక శైవ క్షేత్రం గవి మఠంలో వెలసిన గవి మఠ స్థిత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు శ్రీ స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం పాల్గుణ మాసం షష్టి ఆదివారం నాగాభరణం వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు విరూపాక్షయ్య వేకువ జామునే గవి మఠంలో వెలసిన గవి సిద్దేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, తదుపరి విశిష్ట పూజలు జరిపారు. ఉత్సవాలను పురస్కరించుకొని గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వామి ఆదేశాల మేరకు సహాయ కమిషనర్, మేనేజర్ గంజి మల్లికార్జున ప్రసాద్ పర్యవేక్షణలో గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, సిబ్బంది ఆధ్వర్యంలో రాత్రి చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ మూర్తిని సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవ మూర్తిని ఊరేగింపుగా తీసుకెళ్లి నాగాభరణం వాహనంపై కొలువు దీర్చారు. తదుపరి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి, బాణసంచా పేల్చుతూ ఉత్సవమూర్తిని ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగించారు. తదనంతరం స్వామిని తిరిగి గవి మఠం ప్రాంగణానికి చేర్చారు. వాహనోత్సవంలో గవి గజలక్ష్మి ( ఏనుగు ) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వీర శైవ సంక్షేమ సమాజం ప్రతినిధులు పాటిల్ నాగన్న గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్, మోపిడి చంద్రమౌళి, తిప్పే స్వామి, కె బసవరాజ్, సుధాకర్ రెడ్డి, విజయ్, రామ్మోహన్, డిష్ మల్లికార్జున, గవి మఠం సిబ్బంది గోపాలకృష్ణ, మధు, నారాయణస్వామి, రఘు, వెంకటేశులు, కరి బసి, గణేష్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## ఉచిత చైల్డ్ డెవలప్మెంట్ క్యాంప్

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని రిషిత చిన్నపిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతిలోని సంజీవ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ వారు ఉచిత చైల్డ్ డెవలప్మెంట్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపుకు ప్రజల నుండి విశేషస్పందన లభించింది. దాదాపు 70 మంది పిల్లలు పాల్గొన్నారు. చిన్న పిల్లల వైద్యనిపులు డాక్టర్ మదన్ కుమార్ మాట్లాడుతూ మారుతున్న కాలంతో పాటు పిల్లల పెంపకంలో కూడా చాలామార్పులు వచ్చాయి. పిల్లలకు ఈ మొబైల్ అనేది ఎక్కువగా ఇవ్వడం, వాడడం వలన పిల్లల మానసిక ప్రవర్తన పై ప్రభావం పడుతున్నది దానివలన వచ్చే నష్టాలు, ఎలా మొబైల్ చూడడంనుండి డిఅడిక్షన్ చేసుకోవాలో ఈ క్యాంపు నందు తెలియజేశారు. పిరియాడిక్ స్పీచ్ లాంగ్వేజ్ పెథాజిస్ట్ శైలజ మాట్లాడుతూ పిల్లలకి ఈ ఆటిజం, ఏడిహెచ్డి, స్పీచ్ డిలే డెవలప్మెంట్ డిలే లాంటివి త్వరగా ట్రీట్మెంట్ ఇవ్వడం ద్వారా రికవరీ అనేది చాలా త్వరగా ఉంటుంది. అలాగే ఆడియాలజిస్ట్ ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ పిల్ల లు, పెద్దలకి వినికిడి పరీక్షలు నిర్వహించ డం జరిగిందని తెలియజేశారు. ఫిజియోథెరపిస్ట్ లావణ్య ద్వారా బుద్ధిమాంద్యం గల పిల్లలకి ఫిజియోథెరపీ ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పీచ్ థెరపీ, బిహేవియర్ థెరపీ ఆక్యుపేషనల్ థెరపీ, ఫిజియో థెరపీలు ఉచితంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తార్ మెహబూబ్ భాష, ఫిజియోథెరపిస్ట్ లావణ్య, సంజీవ్, తాహిర్ అలీ, అజం తుల్లా, డెవలప్మెంట్ సెంటర్ స్టాఫ్, రిషిత చిల్డ్రన్స్ హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## క్షీర తీర్థంను శుభ్రం చేసిన యువత

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** ప్రసిద్ధ నవనారసింహ క్షేత్రం శ్రీ మత్ ఖాద్రీ లక్ష్మినరసింహ స్వామివారి తీర్థాల్లో కదిరి రూరల్ పరిధిలోని ముత్యాల చెరువు గ్రామ పాలబావుని స్వామి వారి భక్తురాలు సాసవల చిన్నమ్మ తవ్వించారు. ఈ బావి లో నీరు ఎప్పుడు ఉంటాయని.. నీరంతా తేట తెల్లమై ఉంటుంది. ప్రస్తుతం పాలబావిని యువకులు శుభ్రం చేశారు. ధర్మ క్షేత్రం హైందవధర్మ పరిరక్షణ సేన తరపున పాల్గొని వారు చేస్తున్న ఈ ప్రయత్నంలో పాలబావి ని శుభ్రం చేయడం జరిగిందన్నారు.ఆలయ అధికారులు స్పందించి ఇంతటి ప్రసిద్ధి చెందిన పాలబావి చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేసి సంరక్షించాలని హిందూ ధార్మిక సంస్థలు, గ్రామ ప్రజలు , శ్రీవారి భక్తులు కోరుకుంటున్నారు.





ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవి.

## కల్లుమరి గ్రామంలో వైభవంగా గ్రామ దేవత మారెమ్మ విగ్రహ ప్రతిష్టాపన..

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం కల్లుమరి గ్రామంలో గ్రామ దేవత మారెమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవికి గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఉమాదేవి ముందుగా మారెమ్మ దేవాలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని అనంతరం ప్రతిష్టాపన కార్యక్రమంలో భక్తులతో పాటు ఆలయ అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రతిష్టాపన కార్యక్రమంలో వీరితోపాటు తెదేపా సీనియర్ నాయకుడు,మరియు రాష్ట్ర కుంచిటిగా,వక్కలిగా కార్పొరేషన్,చైర్మన్ ఎన్, లక్ష్మీనారాయణ,మడకశిర మండల కన్వీనర్,కల్లుమరి నాగరాజు,సింగిల్ విండో అధ్యక్షులు నరేష్,గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప,పిఏ,రవి,మరియు స్థానిక తెదేపా నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ తప్పనిసరి

**చిలమత్తూరు రూరల్ మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిమానాలు తప్పవని ఎస్ఐ మునీర్ అహ్మద్ హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం మండల పరిధిలోని 44 వ నెంబరు జాతీయ రహదారి కొడికొండ చెక్పోస్టో ఆయన వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడుపుతున్న ద్విచక్ర వాహన దారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. వాహన ప్రమాదాలపై జిల్లా ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారని, ఆయన ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హెల్మెట్ లు లేకుండా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురయ్యి ప్రాణాలు కోల్పోతున్నారని, అయినా వాహనదారులు నిర్లక్ష్యం వీడటం లేదన్నారు. కారు డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. నిభందనలకు విరుద్ధంగా ప్రయాణిస్తున్న వాహనదారులకు జరిమానాలు విధించారు.

## పిఎస్ హెచ్ఎంల సమస్యలు పరిష్కరించాలి

**కదిరి, మేజర్ న్యూస్ :** అనంతపురంనగరంలో ఉపాధ్యాయ భవనం నందు ఆదివారం ఉమ్మడి అనంతపురం జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సివి ప్రసాద్, శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు పి మహబూబ్ షరీఫ్, అనంతపురం జిల్లా అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి రంగా రెడ్డి, బండారు సూర్యనారాయణ, కార్యదర్శులు సాయిరామ్ నాయక్ , ఆర్. సత్యనారాయణ రెడ్డి, రవీంద్ర నాయక్, ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని కేలండర్ ఆవిష్కరణ చేసి సమస్యలపై చర్చించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం కోసం మోడల్ ప్రైమరీ పాఠశాలలను సరికొత్త సంస్కరణలతో ప్రవేశ పెట్టడం జరిగింది. దీంట్లో భాగంగా స్కూల్ అసిస్టెంట్స్ ను ప్రైమరీ స్కూళ్ళలో పిఎస్ హెచ్ఎంలుగా నియమించుటకు అవకాశం కల్పించింది. కాని ఎటు వంటి జాబ్ ఛార్ట్ ప్రకటించలేదన్నారు. పిఎస్ హెచ్ఎంల జాబ్ ఛార్ట్ ప్రకటించాలని,రాబోయే బదిలీల్లో స్కూల్ అసిస్టెంట్లుగా తిరిగి వెళ్ళుటకు విల్లింగ్ ఉండే వారికి ప్రాధాన్యత కల్పించాలి, హైస్కూల్ లలో ఉన్నప్రాథమిక పాఠశాలకు ప్రత్యేక యుడిసె కేటాయించాలి, పిఎస్ హెచ్ఎమ్ హోదాను గ్రేడ్ -3 హెచ్ఎమ్లుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు. భోదనేతర పనులకు విముక్తి కల్పించాలి. ప్రతి మోడల్ ప్రైమరీ పాఠశాలకు వాచ్మెన్ పోస్ట్ మంజూరు చేయాలని, పిఎస్ హెచ్ఎంలకు అద నంగా అలవెన్స్ ఇవ్వాలని,టెట్ పై రివ్యూ పిటిషన్ చేయాలని, సిపిఎస్ వెంటనే రద్దు చేయాలి, పి ఆర్ సి కమిటీని వెంటనే వేయాలి,ఐఆర్ 30 శాతం ప్రకటించాలి.తదితర అంశాలు తక్షణమే పరిష్కారించాలని డిమాండ్ చేయడం జరిగింది.



## రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి కుమారుడు
### డా. అభ్యుదయ్ దోని శుభాకాంక్షలు




**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండలం మాజీ జెడ్పిటిసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి కుమారుడు డా. అభ్యుదయ్ దోని విజయవంతంగా ఎంబీబీఎస్ పూర్తి చేసి పట్టభద్రుడయ్యాడు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి కుటుంబ సభ్యుల సంతోష వ్యక్తం చేశారు అతని కృషి, పట్టుదల, అంకితభావం ఫలితంగా ఈ విజయాన్ని సాధించాడు. ఈ ప్రయాణంలో కీలక పాత్ర వహించిన కుటుంబ సభ్యులు, గురువులు, స్నేహితులందరికీ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి కుమారుడు డా. అభ్యుదయ్ దోని వైద్య రంగంలో ప్రజలకు మంచి సహాయ సౌకర్యాలు అందించి డాక్టర్ రంగానికి మంచిగా కృషి చేయాలని ఆయనకు గుడిబండ మండలం నాయకులు కార్యకర్తలు ప్రజలు డా. అభ్యుదయ్ దోని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి నివాళులు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:-** తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అధికారులు నివాళులు అర్పించారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా రెవెన్యూ అధికారి సూర్యనారాయణరెడ్డి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. లిఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులపై వీరోచితంగా పోరాడిన నరసింహారెడ్డి త్యాగం మరువలేనిదని, ఆయన స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ మేనేజర్ ప్రతాప్ రెడ్డి , ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ ఆలీ భాష, డీఆర్డీఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ రామ్మోహన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.
బొలెరోను ఢీకొన్న ట్రాక్టర్.. ఇద్దరు

## నేటి నుంచి మార్చి 18 వరకు
# ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు..

**పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది..**
**చీఫ్ సూపరింటెండెంట్ ఆంజనేయులు**

**రామగిరి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నేటి నుంచి మార్చి 18 వరకు జరుగుతాయని కళాశాల చీఫ్ సూపర్డెంట్ ఆంజనేయులు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ సందర్భంగా కళాశాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని మొబైల్ ఫోన్లో డిజిటల్ వాచెస్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు అరగంటకు ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తొమ్మిది గంటల పైన హాజరయ్యే విద్యార్థులను అనుమతించడం జరగదని చీఫ్ సూపర్డెంట్ ఆంజనేయులు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ మల్లికార్జున తెలిపారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



**లేపాక్షి మేజర్ న్యూస్:-** మండల పరిధిలో గల కంచి సముద్రం పంచాయతీ బసవన్న పల్లి గ్రామం నుంచి చెరువు వైపు నుండి కంచిసముద్రం కు పోవు దారిలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి హిందూపురం టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆశీస్సులతో ప్రజల సౌకర్యార్థం సిమెంట్ రోడ్ నిర్మాణానికి భూమి పూజ చేశామని తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఈడిగ చంద్రశేఖర్ గౌడ్, ఆదిమూర్తి, గంగాధరప్ప, తిప్పారెడ్డి, అంజి, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## గంగాభవాని దేవస్థానంలో
# బహిరంగ వేలం

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని గంగాదేవి పల్లి గ్రామ సమీపంలో వెలసిన ఎర్రగుడి గంగాభవాని దేవస్థానంలో ఈనెల 27 న శుక్రవారం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వేలం నిర్వహణ వివరాలను తెలియజేశారు. గంగాభవాని దేవస్థానంలో టెంకాయలు విక్రయమునకు హక్కు, తలనీలాల సేకరించు హక్కు, వసతి గదులు, సప్లయర్ సామాన్లు బాడుగకు ఇచ్చుకుని హక్కు, హోటల్ నిర్వహించుకొనుటకు హక్కు కోసం రూ. 50 వేలు, ఐస్ క్రీమ్, చెరుకు రసం, గాజులు, బొమ్మలు విక్రయించు హక్కు కోసం 10 వేలు ముందుగా డిపాజిట్ చెల్లించి వేలం లో పాల్గొనవచ్చని ఈ.వో తెలిపారు. ఈ బహిరంగ వేలం దేవస్థానం ఆవరణంలో దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో 27 న శుక్రవారం మ.1గం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈవో తెలిపారు.

## “జనం మాటే జగన్ బాట రచ్చబండపై
# ప్రజాస్వరం గర్జించింది”

- ప్రజా సమస్యలకు ప్రత్యక్ష వేదిక రచ్చబండ
- మహిళలు, రైతులు, యువత ఒక్కటై రచ్చబండపై ప్రజాధ్వని
- సంక్షేమంపై ప్రజల మద్దతు




**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** గ్రామాల గుండెల్లో మరోసారి రాజకీయ ఉత్సాహం వెల్లి విరిసింది. “జనం మాట జగన్ బాట “పేరిట నిర్వహించిన రచ్చబండ కార్యక్రమం ప్రజల్లో చైతన్యాన్ని రగిలించింది. శనివారం గోళ్ల గ్రామం లో మండల కన్వీనర్ సూరి ఆధ్వర్యంలో రచ్చ బండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సూరి మాట్లాడుతూ గ్రామ సచివాలయాల వద్ద చౌరస్తాల వద్ద రచ్చబండలపై పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను నేరుగా వినిపించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల అమలు గ్రామీణ అభివృద్ధి పనుల పురోగతి పెండింగ్ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ప్రజలతో మా అభిప్రాయాలను వెళ్ళగక్కారు. వృద్ధాప్య పెన్షన్లు రైతు భరోసా అమ్మ ఒడి విద్య దీవెన వంటి పథకాల లబ్ధిదారులుతున్న అనుభవాలను పంచుకున్నారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ చేసిన పనులపై ప్రజలే తుది నిర్ణయితలు వారి మాటే మా దారి అని స్పష్టం చేశారు. గ్రామాల్లో తగనీటి సమస్య, రహదారి మరమ్మతులు, చెత్త నిర్వహణ వంటి అంశాలు ప్రధాన చర్చగా మారాయి. అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రచ్చబండ వేదికగా వారి ప్రజా సమస్యలకు ప్రతిధ్వనిగా నిలిచింది. మహిళలు,యువత,రైతులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనడం కార్యక్రమానికి విశేషం. “జనం మాటే జగన్ బాట “అంటూ నినాదాలు మర్మోగాయి. గ్రామస్తుల ఆశలు అభిప్రాయాలు ప్రభుత్వానికి నేరుగా చేరే వేదికగా ఈ కార్యక్రమం నిలిచిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కన్వీనర్ శివన్న, గ్రామ వైఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పరిగి మండలంలో కోట్ల రూపాయల సీసీ రోడ్లకు భూమిపూజ

- ప్రజలకు మెరుగైన రహదారులే లక్ష్యం
- తెలుగుదేశం పార్టీ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి వెల్లడి



**పరిగి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు ఆదివారం పరిగి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పలు సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పరిగి మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మహేశ్వర రావు మోద పంచాయతి కన్వీనర్ నాగేంద్ర పాల్గొని శ్రీరంగరాజుపల్లి పంచాయతీ పరిధిలోని పాపిరెడ్డిపల్లి నుంచి శ్రీరంగరాజుపల్లి వరకు రూ. 1.20 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే మోద పంచాయతీలో మధుగిరి రోడ్ నుంచి పుట్టగూర్లపల్లి గ్రామం వరకు రూ. 90 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న మరో సీసీ రోడ్డుకు భూమిపూజ నిర్వహించారు. తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు ఇబ్బందులు తగ్గేలా మన మంత్రి సవితమ్మ కృషి చేస్తోందని గ్రామాభివృద్ధే లక్ష్యంగా మరిన్ని మౌలిక సదుపాయాల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పరిగి మండల ఫైవ్ మ్యాన్ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంజీవపురం కేజీబీవీ పాఠశాలలో
# ఘనంగా ‘మన్ కీ బాత్’ కార్యక్రమం



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామంలోని కేజీబీవీ పాఠశాల నందు జిల్లా బీజేవైఎం నాయకులు కప్పల సుదర్శన్ గారి ఆధ్వర్యంలో ‘మన్ కీ బాత్’ కార్యక్రమాన్ని విద్యార్థులతో కలిసి ఘనంగా వీక్షించారు. మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు ఈ కార్యక్రమంలో ప్రసంగించిన పలు సామాజిక మరియు స్ఫూర్తిదాయక అంశాలను విద్యార్థినులకు వివరించారు. అనంతరం ప్రధాని మోదీ గారు చర్చించిన అంశాలపై విద్యార్థినులకు వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మొదటి, రెండు మరియు మూడవ బహుమతులను అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కప్పల సుదర్శన్ గారు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రధాని మాటల నుంచి స్ఫూర్తి పొంది దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం నాయకులు కపాడం చందు, మాతంగి పరశరామ్ బాబు, ముసుగు గంగాధర్ తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## మహిళలకు గాయాలు



**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం కరసూరయ్య దొడ్డి సమీపంలో ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. కూలీలతో కర్ణాటక వెళ్తున్న బొలెరో వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొనడంతో శిరిగేదొడ్డి గ్రామానికి చెందిన తిప్పమ్మ, మారెక్క అనే ఇద్దరు మహిళల కాళ్లు విరిగి గాయపడ్డారు. మరో కొందరికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఇతర ఆసుపత్రికి సిఫార్సు చేశారు.

## వాల్మీకి మహర్షి విగ్రహ ఏర్పాటుకు తమకు
# ఎటువంటి అభ్యంతరం లేదు

**...మారుతీ నాయుడు**



**పుట్లూరు మేజర్ న్యూస్ :** శింగనమల మండలం పెరవలి గ్రామంలో నిర్వహించే శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహం ఏర్పాటుకు తమకు ఎటువంటి ఇబ్బంది లేదని ఎటువంటి ఆక్షేపం కలగజేయమని టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు తెలియజేశారు. వాల్మీకి మహర్షి విగ్రహ ఏర్పాటుకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదని,గ్రామస్థులం అందరం కలిసికట్టుగా విగ్రహ ప్రతిష్ట జరుపుకుని వుంటే ఉత్సవంలా ఒక వేడుకలాగా వుండేదేమో అని గ్రామ పెద్దలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెరవలి గ్రామంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మారుతీ నాయుడు మాట్లాడుతూ పెరవలి గ్రామంలో పూర్వం నుండి కూడా ఒక ఆచారం కలిగి ఉందని గ్రామస్తులు,గ్రామ పెద్దలు చెప్పే విధంగా సాంప్రదాయ పద్ధతిలో గ్రామంలో జరిగే దైవ కార్యక్రమాలు నిర్వహించుకుంటూ పోయే వాళ్ళమని ఆయన తెలియజేశారు. గ్రామంలో నిర్వహించే శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టకు తమ నుండి ఎటువంటి ఆటంకం కలిగించమని మీడియా ఎదుట ఆయన తెలియజేశారు కనీసం పంచాయితీ మొదటి పౌరుడు సర్పంచ్ ను కూడా ఆహ్వానించకపోవడం కొంతమంది వాల్మీకీ కుటుంబాలను విగ్రహ ప్రతిష్టకు ఆహ్వానించక పోవడం నిజంగా దురదృష్టకరమని ఆయన తెలియజేశారు. తమను కూడా ఆహ్వానించి ఉంటే అదృష్టంగా భావించి శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టలో సంతోషంగా పాల్గొనే వాళ్ళమని తెలియజేశారు. పిలవకపోయినా తమ నుంచి విగ్రహ ప్రతిష్టకు ఎటువంటి ఆటంకం ఉండదని తమ గ్రామంలో జరుగుతున్న శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట సంతోషంగా దిగ్విజయంగా సాగాలని ఆ వాల్మీకి మహర్షిని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు సర్పంచ్ ఉప్పర రాజు,టిడిపి పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య శిబిరం..

## ప్రజలకు వైద్య సేవలు అందించిన కిమ్స్ సవేరా బృందం

**మడకశిర రూరల్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర మండల పరిధిలోగల ఆర్, అనంతపురం పంచాయతీ రేకులకుంట గ్రామంలో ఆదివారం రోజు యజమానప్ప గారి నరసింహగౌడ,జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అనంతపురం కిమ్స్ సవేరా ఆసుపత్రి వైద్య బృందం చే ఉచిత గుండె మరియు కంటి వైద్య శిబిరాన్ని రేకులకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ శిబిరానికి చుట్టుపక్కల గ్రామాల నుండి దాదాపుగా150 మంది వరకు హాజరైనారు. శిబిరంలో భాగంగా వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన సలహాలు సూచనలు అందించారు. అలాగే ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుండె మరియు కంటి వైద్యులు ఆదిశేషు,మహమ్మద్ ఇర్ఫాన్, సవేరా మార్కెటింగ్ మేనేజర్ సిద్దిక్, టెక్నీషియన్ నాగరాజు,మరియు ఆసుపత్రి సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# డిక్కిబాబు అరెస్ట్

**కదిరి టౌన్, మేజర్‌న్యూస్ :** తలుపుల మండల వైఎస్ఆర్‌సీపీ కన్వీనర్ డిక్కిబాబు (చింతకుంట కృష్ణారెడ్డి)ని వేణుగోపాల్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకుఅరెస్ట్ చేసినట్లు కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. ఆదివారం కదిరిరూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. ముద్దాయి తన వద్ద రైస్ పుల్లింగ్ మహిమగల చెంబును తయారుచేసే విద్య తనకు తెలుసని, దాన్ని తయారుచేసి మార్కెట్‌లో విక్రయిస్తే కోట్లు వస్తాయని నమ్మబలికి క పలువురిని మోసం చేస్తున్నట్లు తెలిపారు. ఫిర్యాదు దారు అయిన వేణుగోపాల్‌రెడ్డి 2025 జూన్ మొదటి వారంలో రూ. 5లక్షలు డిక్కిబాబుకు ఇచ్చాడని, మళ్లీ జూలైనెలలో మరోరూ. 5లక్షలు నగదు ఇచ్చాడన్నారు. 2026 జనవరిలో క్రిష్ణారెడ్డి ఫిర్యాదిదారు వద్దకు వచ్చి మరో రూ. 10లక్షలు ఇస్తే మహిమగల చెంబును తయారు చేసి అమ్మిస్తానని చెప్పాడని, తనకు చెంబువద్దని తాను ఇచ్చిన డబ్బును వెనక్కు ఇవ్వాలని పేర్కొంటే అందుకు ముద్దాయి డబ్బులు ఇవ్వను, నువ్వే నాకు పది లక్షలు ఇవ్వాలి,లేకపోతే తనను చంపుతానని బెదిరించాడన్నారు. డిక్కిబాబుపై తలుపుల పోలీసులకు వేణుగోపాల్‌రెడ్డి ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. డిక్కిబాబుపై ఇప్పటికే 7కేసులు తలుపుల పోలీస్‌స్టేషన్‌లో నమోదైయినట్లు డీఎస్పీ తెలిపారు. ముద్దాయిని కోర్టుకు హాజరుస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో డీఎస్పీతోపాటు సీఐ నాగేంద్ర, ఎస్ఐ చెన్నయ్య ఉన్నారు.



# దుర్వాసన వెదజల్లుతున్న కూతలేరు వంక

**పుట్లూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కూతలేరు వంక ముళ్ళ పొదల్లతో, చెత్త పూడికతో ఉండడంతో నీరు ప్రవాహం లేక నిల్వ ఉండటంతో దోమలు ఈగలు విషసర్పాలతో నిండి ఉండడంతో గ్రామ ప్రజల ప్రాణాలు తీవ్ర దుర్వాసనతో ఎదుర్కోవలసి వచ్చిందని .గతంలో కూతలేరు వంక పనులు చేయించాలని 46 లక్షల రూపాయలు కేటాయించి పనులు చేయించిన ఎటువంటి ఫలితం లభించలేదు. ఇక్కడ పరిస్థితి మాత్రం ఏ మాత్రం మారడం లేదు. కూతలేరు వంకను అడ్డుపెట్టుకొని పలు రాజకీయ పార్టీల నాయకులు కూతలేరుకు ఇరువైపుల అక్రమనకు పాల్పడుతున్నారు. కూతలేరు పుర వాహక ప్రాంతాన్ని పరిశుభ్రం చేస్తామని హామీలు ఇచ్చిన నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారు. సంబంధిత అధికారులు పరిశీలించి కూత లేరు వంక ను పరిశుభ్రంగా ఉంచవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.



# విశ్రాంత ఉద్యోగి అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**కదిరిఅర్బన్, మేజర్ న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ కదిరి డిపోనందు అసిస్టెంట్ డిపోక్లర్క్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన బి.ఉస్మాన్ ఖాన్ ఆదివారం తెల్లవారుజామున మరణించారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఐదు మందికుమార్తెలు ఉన్నారు. ఉస్మాన్ అంత్యక్రియల ఖర్చు కోసం వాల్మీకి సంస్థల అధినేత, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి రూ. 5వేలు, ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నుండి రూ. 5వేలు,, మొత్తం పదివేల రూపాయలను దహనక్రియల ఖర్చుకై ఉస్మాన్ ఖాన్ కుమారుడి సంఘసభ్యులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఏం భాష, హరిమోహన్, నర్సిం గరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుంజేపల్లి సమీపాన కృష్ణాపురం రైల్వే గేటు వద్ద గల వ్యవసాయ తోటలో ఆదివారం విద్యుత్ షాక్ గురై ముదిగుబ్బ పాత ఊరికి చెందిన తుమ్మల కృష్ణ (40) మృతి చెందాడు. ముదిగుబ్బ పాత ఊరికి చెందిన తుమ్మల కృష్ణ వ్యవసాయం చేసుకుంటూ.. విద్యుత్ మోటర్లు, స్టార్టర్లు, మరమ్మత్తులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఆదివారం ఉదయం కృష్ణాపురం రైల్వే గేట్ సమీపాన గల వ్యవసాయ తోటలో వ్యవసాయ మోటార్, స్టార్టర్ మరమ్మత్తు చేస్తుండగా విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి భార్య కలదని, పిల్లలు లేరని తెలిపారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



# 9 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్..

**ఐదు సెల్ ఫోన్లు, ఆరు మోటర్ వెహికల్, 22600.. నగదు స్వాధీనం..**

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉక్కు పాదం మోపుతం ఎస్సై లోకేష్..**

**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎగువపల్లి గ్రామ సమీపంలో వైపి పల్లి దగ్గర 9 మంది పేకాట రాయలను అరెస్టు చేసి వారి వద్ద నుండి ఐదు మొబైల్ ఫోన్లు ఆరు మోటార్ వెహికల్స్, 22 వేల ఆరు వందల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లోకేష్ పేర్కొన్నారు.. ఎస్ఐ లోకేష్ మాట్లాడుతూ :: జిల్లా ఎస్పీ జగదీష్, డీఎస్పీ రవిబాబు ఆదేశాల మేరకు, రూరల్ సీఐ నీలకంటేశ్వర పరిరక్షణలో పేకాట రాయుళ్ల స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ లోకేష్ పేర్కొన్నారు. మండలంలో పేకాట మద్యం తదితరాసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు పాల్పడితే ఉక్కు పాదం మోపుతామని ఎస్సై ప్రజలకు వివరించారు. గత కొద్ది రోజుల నుండి విచ్చలవిడిగా పేకాట ఆడుతున్న సమాచారాన్ని తెలుసుకొని చాకచక్యంగా తొమ్మిది మందిని పట్టుకున్నామని అందులో, గుణం గ్రామానికి సంబంధించిన బాలాజీ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఎస్సై లోకేష్ పేర్కొన్నారు. వీరిపై కేసు నమోదు చేసి , కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.



# బలవంతపు హోలీ వసూలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** హోలీ పండుగ పేరుతో కదిరి పరిసర ప్రాంతాల్లో బలవంతంగా ప్రజలకు ఇబ్బంది పెడుతూ హోలీవసూలు చేస్తున్న మహిళలపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి. రాంప్రసాద్ నాయక్ కోరారు. ఈ సంద ర్భంగా రాంప్రసాద్ నాయక్ మాట్లాడుతూ హోలీ పండుగ అనేది బంజారాల ప్రధాన పండుగని, అయితే పూర్వం తాండలలో, గూడాలలో గిరిజనుల పరిస్థి తులను ఆనాడు ఇంటింటికి వెళ్లిధనం, ధాన్యం సేకరించి పండగ జరుపుకునే ఆనవాయితీ ఉండేదన్నారు. కానీ నేటి సమాజంలో బంజారాలు విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాలలో అభివృద్ధి సారిస్తున్నారని, ఈ క్రమంలో బంజార మహిళలు ప్రజలకు ఇబ్బంది పెడుతూ హోలీ వసూలు చేస్తున్నారని, యావత్ బంజారా సమాజానికి మాయనిమచ్చ అని పేర్కొన్నారు. కావున వీరిపై పోలీసు వారు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# నేరాలకు పాల్పడిన, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన చర్యలు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** పుట్టపర్తి మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సురేష్, ఆంజనేయులతో పాటు పెదవల్లి గ్రామానికి చెందిన ఆనంద్ నాయక్ పేకాట ఆడిస్తున్నారన్న సమాచారం మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, పుట్టపర్తి రూరల్ ఏఎస్ఐ, సిబ్బందితో కలిసి శనివారం పేకాట జూదకేంద్రం పై మెరుపు దాడులు నిర్వహించారు. గంగిరెడ్డిపల్లి సమీపంలో గూలూరు ఆంజనేయులు పొలం సమీపంలో శనివారం పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పుట్టపర్తి రూరల్ సిఐ సురేష్ , సూచనల మేరకు ఏఎస్ఐ ప్రసాద్ తమ సిబ్బందితో వెళ్లి పేకాట జూద కేంద్రంపై మెరుపు దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేయడంతో పాటు రూ,44,250 ,నగదు, 8 మొబైల్ ఫోన్లు, ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు సిఐ సురేష్ తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని త్వరలోనే వారిని కూడా అరెస్ట్ చేస్తామని వెల్లడించారు. జూదరులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. . అంతేకాక బైండోవర్ నిబంధన పుల్లంగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సురేష్ నేరాలకు పాల్పడుతుండడంతో ఇదివరకే తాసిల్దార్ ఎదుట లక్ష రూపాయల పూచి కత్తు బాండుతో బైండోవర్ చేశామని అయితే బైండోవర్ కాలంలో సురేష్ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం, నిబంధనలు ఉల్లంఘన కింద లక్ష రూపాయలు కట్టాలని, లేనిపక్షంలో 6 నెలలు జుడిషియల్ రిమాండ్ కు పంపడం జరుగుతుందని పుట్టపర్తి రూరల్ సిఐ సురేష్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు బైండోవర్ నిబంధనలు వుల్లంగించిన అటువంటి వారిపై పోలీస్ శాఖ పరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ప్రాంతంలో ఎక్కడైనా పేకాట , మట్కా, అక్రమ మద్యం వంటివి ఎవరైనా నిర్వహిస్తే అలాంటి వారిని ఉపేక్షించమన్నారు.



# వైసీపీ ఎమ్మెల్యేలు జీతాల కోసం అసెంబ్లీకి వస్తారు



- దేవుడితో చెలగాటమాడితే మూల్యం చెల్లించుకోవాల్సిందే
- 11మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ప్రజల్లోకి వెళ్లాలి
- పవిత్రమైన లడ్డులో కల్తీ నెయ్యి వాడి భక్తుల మనోభావాలు దెబ్బతీసింది వైసిపి కాదా?
- పాలు వాడకుండా లడ్డు తయారు చేసి కోట్లు సంపాదించింది వైసీపీ నాయకులే

– ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండు సంవత్సరాల పూర్తి చేసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రం జీతాల కోసమే అసెంబ్లీకి వస్తున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు విలేకరుల సమావేశంలో మండిపడ్డారు. అనంతపురం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పూలు నాగరాజు, జనసేన బిజెపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 11మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ప్రజల్లోకి వెళితే ప్రజలు ఎంత మాత్రం గౌరవిస్తారో తెలుస్తుందని, ఎమ్మెల్యే పేర్కొన్నారు. పవిత్రమైన తిరుమలలో లడ్డులో కల్తీ నెయ్యి వాడివాడి భక్తుల మనోభావాలను దెబ్బతీసింది వైసిపి నాయకులు కాదా అంటూ ఎమ్మెల్యే మండిపడ్డారు. తిరుమల లడ్డులో పాలు వాడకుండా లడ్డు రసాయనాలతో తయారుచేసి కోట్ల రూపాయలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపాదించుకున్నారని ఎమ్మెల్యే సురేంద్రబాబు మండిపడ్డారు. దేవాలయం లాంటి శాసనమండలిలో వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ప్రదర్శించేటప్పుడు వైసీపీ నాయకులు కాళ్లకు చెప్పులేసుకుని పవిత్రమైన దేవుని చేతిలో పట్టుకోవడం అహంకారపూరితమైన ధోరణిని వైసీపీ నాయకులు మార్చుకోవాలన్నారు. జగన్మోహన్ రెడ్డి హిందువుల మనోభావాలు దెబ్బతీయడానికి స్వయంగా వైవి సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి లను చైర్మన్లను చేసి ప్రజల మనోభావాలతో చెలగాటమాడాలని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి నియమించిన టీటీడీ చైర్మన్లు వైవి సుబ్బారెడ్డి కర్ణాకర్ రెడ్డి లు ఇద్దరు కల్తీ నెయ్యి జరిగిందని చెప్పిన వాటిని కప్పిపుచ్చేందుకే అనేక డ్రామాలు వైసీపీ పార్టీ నాయకులు ఆడుతున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి సంక్షేమం చేస్తున్నారని ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేసేందుకు వైసిపి నాయకులు కంకణం కట్టుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తుంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలుస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తున్నారని, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే సురేంద్రబాబు మీడియా సమావేశంలో పేర్కొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# కన్నుల పండువగా గుడిబండ వీరాంజనేయ రథోత్సవం

**కుందుర్పి( మేజర్ న్యూస్)** మండల పరిధిలోని వడ్డేపాలెం గ్రామంలో శ్రీ గుడిబండ వీరాంజనేయ రథోత్సవ కార్యక్రమం ఆదివారం కన్నుల పండువగా జరిగింది. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా జరిగే శ్రీ గుడిబండ వీరాంజనేయ స్వామి జాతర మహోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆంధ్ర,కర్ణాటక, తెలంగాణ రాష్ట్రల నుండి వేలాది మంది భక్తులు కొంగుబంగారంగా కొలిచే గుడిబండ వీరాంజనేయ స్వామి వారి జాతర మహోత్సవానికి అనేకమంది భక్తులు పాల్గొని రథోత్సవాన్ని లాగారు.కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి గుడిబండ వీరాంజ నేయ అంటూ భక్తులు రథోత్సవంపై పండ్లు, పాలహారాలు,రంగురంగుల పూలు జల్లి వారి మొక్కు బడులు తీర్చుకున్నారు. ప్రజలకు ఇష్టదైవమైన గుడబండ వీరాంజనేయ స్వామికి భక్తిశ్రద్ధలతో కొలిస్తే తాము అనుకున్న పని అనుకున్నట్లు గానే జరుగు తుందని ఈప్రాంత ప్రజల గట్టినమ్మకం.ఈజాతర నాలుగు రోజుల పాటు జరుగుతుంది.అందులో భాగంగా రెండవ రోజు ఆదివారం రథోత్సవ కార్యక్రమం,మూడవరోజు రాతిదూలాల లాగుడు పోటీల నిర్వహిస్తారు. ఈ సందర్భంగా గ్రామప్రధాన విదులతో పాటు వీరాంజ నేయస్వామి దేవాలయంను రంగురంగు పూలతోను మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతోనూ అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు పర్యవేక్షణలో కుందుర్పి, ఎస్ఐ మహేష్ కంబదూరు ఎస్ఐ సుమన్ ఆధ్వర్యంలో 80మంది పోలీసులతో గట్టి బందోబస్తుని ఏర్పాటు చేశారు.







## ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ఊరేగింపు కార్యక్రమం

**పుట్లూరు మేజర్ న్యూస్ :** శింగనమల మండలం పెరవలి గ్రామంలో సోమవారం ఉదయం 5గంటలకు శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట నిర్వహించనున్నారు.అందులో భాగంగా శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహంను ఆదివారం సాయంకాలం పెరవలి గ్రామం పురవీధులలో భారీ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. మహిళలు,చిన్నారులు కోవలాటం చేస్తూ వాల్మీకి మహర్షికి జయజయ ద్వానాలు పలుకుతూ ఊరేగింపు నిర్వహించారు.అంగరంగ వైభవంగా శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడంతో పాటు రాత్రి అంత ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెల్లవారుజామున విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నట్లు వాల్మీకి సోదరులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తెలియజేశారు. వాల్మీకి సోదరులు మరియు వాల్మీకి మహర్షి భక్తాదులు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని వారు తెలియజేశారు.



# ఇంటర్మీడియట్ పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



జిల్లా ఎస్పీ జగదీష్!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** జిల్లాలో రేపటి నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని అతను వెల్లడించాడు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 64 పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేసినట్లు తెలిపాడు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సివిల్ దుస్తులు మరియు యూనిఫాం ధరించిన పోలీసు సిబ్బందిని మోహరించినట్లు పేర్కొన్నాడు. కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిరంతర నిఘా, గస్తీ చర్యలు చేపట్టినట్లు వివరించాడు. పరీక్షలు జరిగే సమయంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా పరీక్షా కేంద్రాల చుట్టూ నిశ్శబ్ద ప్రాంతాలుగా ప్రకటించినట్లు తెలిపాడు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నలుగురికి మించి గుంపులుగా గుమికూడరాదని, అనుమానాస్పదంగా తిరగరాదని స్పష్టం చేశాడు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాడు. పరీక్షలకు సంబంధించిన తప్పుడు వార్తలు, అసత్య ప్రచారం జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపాడు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఎలాంటి పుకార్లను నమ్మకుండా అధికారిక సమాచారం ఆధారంగా మాత్రమే వ్యవహరించాలని సూచించాడు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు కనీసం ఒక గంట ముందే చేరుకోవాలని, హాల్ టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించాడు. పరీక్షా హాల్‌లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని స్పష్టం చేశాడు. ప్రశ్నాపత్రం అందిన వెంటనే తాను రాయబోయే విషయానికి సంబంధించినదేనా కాదా పరిశీలించుకోవాలని సూచించాడు. పరీక్షా సమయాల్లో విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు తెలిపాడు. పరీక్షా కేంద్రాల సమీపంలో శబ్ద కాలుష్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించరాదని హెచ్చరించాడు. ప్రజలు, విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు పోలీసు శాఖకు సహకరించి పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు తోడ్పడాలని అతను కోరాడు. విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించాడు.

# గ్రామసేవకులు, కళాకారులు ఆదర్శ రైతుకు ఘన సన్మాన

## సేవలను గుర్తిచిన సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్

**కుందుర్పి(మేజర్ న్యూస్) :** మండలంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తూ ప్రత్యేకస్థానం పొందిన సమాజక్రాంతి చారిటబుల్ ట్రస్ట్ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా అనేకమంది కళాకారులను,పారిశుద్ధ్య కార్మికు,ఆదర్శరెతులనులను ఘనంగా సన్మానించింది. మండలవ్యాప్తంగా అనేక ఉచిత మొక్కలను పంచి వివిధ రకాల సేవా కార్యక్రమాల ను నిర్వహిస్తూన్నా సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ మండలంలో అనేక గ్రామాల్లో పిల్లలకు చిన్నవయసు నుండి విలువలతో కూడిన విద్యను అందించేందుకు ఏర్పాటు చేసి న విలువలబడులు వాటి ప్రాముఖ్యతను విస్తరిస్తూ రాష్ట్రముఖ్యమంత్రి గౌరవనీయులు చంద్రబాబు నాయుడు దృష్టికి చేరిన విషయం తెలిసిందే.అదే స్ఫూర్తితో అనేకమంది కవులు కళాకారులు,పారిశుద్ధ్య కార్మిక,రెత్తులను ఘనంగా సత్కారం చేసింది.ప్రముఖ గాయకుడు విలువలబడుల వ్యవస్థాపకులు లెనిన్ బాబు తనతల్లి ఎస్ కె లక్ష్మీదేవి ఏడవ వర్ధంతి సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని డ్రామాహాల్లో లెనిన్ బాబు అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డివిన్ మూర్తి, ముస్లిం మైనారిటీ జిల్లానేత ఆథావులా,ప్రముఖ గాయకులు లక్ష్మణమూర్తులు హాజరయ్యారు.ఈసందర్భం గా లెనిన్ బాబుమాట్లాడుతూ అమ్మ గొప్పతనాన్ని తలుసు కుంటూ,అమ్మలాంటి మాతృభాషను మరిచిపో వద్దన్నారు.మనమాతృ భాషను దేశభాషలందు లేస్స అన్నారు. ఎంతో గుర్తింపు గలిగిన జానపద కళారూపాలను, ఆకళారూపాలకు సేవలందిస్తున్న వారిని మర్చిపోకూడదన్నారు, కుందుర్పిలో ప్రారంభమైన విలువల బడులు గొప్ప స్థాయికి చేరాయన్నారు. పలువురు అతిథులు మాట్లాడుతూ జానపద కళాలను, కళాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించే కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషం అన్నారు.అనంతరం జానపద కళాకారులు,సన్నాయి వాయించే తిప్పేస్వామి, గాయకుడు లక్ష్మణమూర్తి, కీబోర్డ్ మాస్టర్స్ పరమేష్, బొమ్మయ్య,బుర్రకథ కథకులు లాలెప్ప, మహేష్,బాలన్న, పారిశుద్ధ కార్మికుడు హనుమంతరాయుడు, అష్టావధాని గురువేపల్లి నరసింహులు,ఉత్తమ రైతు బాలవర్ధినిలను ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమం లో బీజేపీ నేత,గంగాధర్ ఉపాధ్యాయ సంఘం నాయకులు రేవన్న,గ్రామ పెద్దలు రామ్మూర్తి,కాంగ్రెస్ నాయకుడు తిప్పేస్వామి, సమాజ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్లు, దిలీప్, శ్రీకాంత్,రఘువీరా,ట్రస్ట్ బాధ్యులు రాజు,జగదీష్ బొమ్మలింగ, సాయి, చరణ్, లిఖిత్,అఖిల్ ప్రసాద్, విలువబడి ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ పెద్దలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కందికుంట కు వినతి



**కదిరి, మేజర్ న్యూస్:** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు వారి స్వగృహం నందు సిఐటియు నాయకులు, కార్మికులు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రంలో మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, 12 వ పిఆర్సి ప్రకటించి మున్సిపాలిటీ కార్మికులందరికీ ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని, పనిముట్లు సకాలంలో అందించాలని, పట్టణ విస్తరణ మేరకు సిబ్బంది సంఖ్య పెంచాలని ఈ విషయాలు అసెంబ్లీలో చర్చించాలని కోరుతూ కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ కు మున్సిపల్ యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాబ్ జాన్, నాగరాజు, మున్సిపల్ యూనియన్ నాయకులు తిరుపాల్, బాలకృష్ణ, జనార్ధన్, నరసింహ మూర్తి, చిన్నకృష్ణ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో ప్రధాని మనసులో మాట కార్యక్రమం

**సోమల ప్రకాష్**



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ఆదివారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనసులో మాట ప్రత్యక్ష కార్యక్రమాన్ని చేపట్టినట్లు బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమల ప్రకాష్ తెలిపారు. ప్రతి నెల నాలుగో ఆదివారం దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ మనసులో మాట కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఆదివారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినీల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. భావి భారత పౌరులైన నేటి చిన్నారుల చేతిలో దేశ ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉందని ప్రతి చిన్నారి క్రమశిక్షణ ఏకాగ్రతతో ఉన్నత చదువు చదివి సమాజంలో ఉన్నత స్థాయికి చేరాలని, ప్రతి చిన్నారి తమ ఉజ్వల భవిష్యత్తు కొరకు దేశ పురోభివృద్ధి కొరకు క్రమశిక్షణ పాటించాలని నరేంద్ర మోడీ విద్యార్థినులకు మార్గ నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ ఓ ఫక్రుబి, పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు నాయకులు అశోక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వైబిహల్లి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన వైసిపి నాయకులు..



**మడకశిర రూరల్ న్యూస్:** వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి,ఆదేశాల మేరకు వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్,మరియు పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి,మడకశిర ఇంచార్జ్ ఈరలక్కప్ప,ఆధ్వర్యంలో మడకశిర మండలం వైబి,హళ్లి,గ్రామంలో ఆదివారం రోజు వైసీపీ నాయకులు కార్యకర్తలు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినదిఈ కార్యక్రమంలో పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క వైసీపీ నాయకులు కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని మరిన్ని విషయాల గురించి చర్చించుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి,పంచాయతీ అధ్యక్షులు వైసి,బాలకృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మదన్ మోహన్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షులు అశ్వత్తరామప్ప,స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు, తులసిరెడ్డి,ఎల్,మారుతి,కృష్ణ గౌడ్,గోవర్ధన్ రెడ్డి,రాఘవేంద్ర,రంగనాథ్, నరసింహరాజు,శ్రీరామప్ప,శివ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల్లో వసతులు కల్పించాలి

## ఏబీవీపీ ధర్మవరం కన్వీనర్ గిరి వాల్మీకి



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ ధర్మవరం భాగ్ కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గిరి వాల్మీకి తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని, పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. విద్యార్థులు పరీక్ష సమయాల్లో ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య శిబిరం

## 98 మంది ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పట్టణంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయదుర్గం సిటిజన్స్ సౌజన్యంతో అబ్దుల్ ఘని సైఫి జ్ఞాపకార్థం లయన్ కె.అబ్దుల్ ఖాలిక్ అండ్ బ్రదర్స్ ఆర్థిక సహకారంతో ప్రసిద్ధ బెంగుళూరు శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పేర్లు నమోదు చేసుకున్న 175 మందికి వైద్యులు కంటివైద్య పరీక్షలు నిర్వహించగా, 98 మందిని కంటి ఆపరేషన్ల కై ఎంపిక చేసినట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయదుర్గం సిటిజన్స్ కార్యదర్శి పొరాళు ధనార్జున, కో ఆర్డినేటర్ అబ్దుల్ ఖాలిక్, పాస్ట్ ప్రెసిడెంట్ లు ఆర్ సీ శంకర్ బాబు, అంబోజిరావు తదితరులు తెలిపారు. మొదటి విడతగా కంటి ఆపరేషన్ల కోసం 50 మంది ని ఉచిత బస్సులో పంపినట్లు వారు తెలిపారు. మిగిలిన వారిని రెండో విడతలో బుధవారం రోజున బెంగుళూరు శంకర్ కంటి ఆసుపత్రికి పంపనున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ కంటి ఆసుపత్రి వైద్య బృందం తో పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయదుర్గం సిటిజన్స్ పాల్గొన్నారు.



# నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షుడు

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివాహ వేడుకల్లో పాల్గొని నూతనదంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన ఆ సేవా సమితి మీడియ సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష్, హనుమంతరాయుడు, మిత్రులతో కలిసి నీలావతి ఆహ్వానం మేరకు రాయదుర్గం మండలం మెచ్చిరి గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులు హరికృష్ణ, స్నేహ లను ఆశీర్వదించారు.



ప్రసాద్ విజయ కుమారి దంపతుల ఆహ్వానం మేరకు రాయదుర్గం 74 ఉడేగోళం మద్దానేశ్వర స్వామి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు కార్తీక్, హరిత( శైలజ) లను దీవించి ఆశీర్వదించి ఆశీస్సులు అందించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులతో మాట్లాడుతూ మీ వివాహ జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఎలాంటి మనస్పర్ధలకు తావివ్వకుండా మీ జీవితానికి మీరే బంగారు బాటలు వేసుకోవాలని ఆయన వధూవరులకు సూచించారు. మూడుముళ్ల బంధంతో ఒకటైన మీ దాంపత్య బంధం మీ ముందు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని ఆయన నూతన దంపతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు విశ్రాంతి ఉద్యోగి గొల్లగోపాల్ పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ సమస్యకు ముగింపు పలకాలి

### ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిసిఆర్ దాస్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయించి.. సమస్యకు ముగింపు పలకాలని.. కూటమి ప్రభుత్వాన్ని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి కి దృష్టికి తీసుకెళ్లి, అసెంబ్లీ సమావేశాలలో చర్చించిన ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు కాల్వ శ్రీనివాసులు, అలీమినేని సురేంద్రబాబు ఎమ్మెస్ రాజు కు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్ కు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు తరపు ఉద్యమ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం... ఎస్సీ, ఎస్టీల సమస్యలను పట్టించుకోకపోవడంతోనే.. తీవ్రమైన నష్టం చవిచూడాల్సి వచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీల పేద ప్రజలకు విశేష సేవలు అందించిన ఆర్డిటి సంస్థ ... సేవలు యధావిధిగా కొనసాగేలా.. ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర హోం మంత్రి అమిషాతో చర్చించి సమస్య పరిష్కారం చూపాలని బిసిఆర్ దాస్ కోరారు.

# ఘనంగా రచ్చబండ కార్యక్రమం

### అధిక సంఖ్యలో పాల్గొన్న వైసీపీ శ్రేణులు

**కుందుర్పి(మేజర్ న్యూస్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రచ్చబండ కార్యక్రమం ఆదివారం మండల వ్యాప్తంగా విజయవంతంగా జరిగింది. రాష్ట్ర మాజీముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి చేపట్టిన జనంమాట జగన్ బాట "రచ్చబండ" అనే కార్యక్రమం కళ్యాణ్దుర్గం వైసీపీ సమన్వయకర్త,మాజీ ఎంపీ తలారి రంగయ్య సూచన మేరకు మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. వైసిపి మండల కన్వీనర్ హనుమంతరాయుడు, ఉపాధ్యక్షులు భీమప్ప,మాజీ మండల కన్వీనర్ సత్య నారాయణశాస్త్రి,సీనియర్ నాయకులు కించంపల్లి పాలాక్షి,ఎంపీపీ కమల,వైస్ ఎంపిపిలు బీశిరెడ్డి,శ్రీలక్ష్మి, ఆయా గ్రామాలలోని గ్రామ సర్పంచులు,ఎంపీటీసీ లు వైసీపీ పంచాయితీ కన్వీనర్లు ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమంలో విజయవంతం గా నిర్వహించారు అన్ని గ్రామాలలో జరిగిన రచ్చబండ కార్యక్రమాలకు వైసీపీ నాయకులతోపాటు కార్యకర్తలు పార్టీ సీనియర్ నాయకులు ప్రజాసంఘాల మండల,తాలూకా,జిల్లా రాష్ట్రస్థాయి నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా బృందం పెద్దసంఖ్యలో హాజరైనట్లు మండల కన్వీనర్ హనుమంతరాయుడు విలేకరులకు తెలిపారు.




## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి...బిజేపి

**పుట్లూరు, మేజర్ న్యూస్ :** బిజెపి శింగనమల నియోజకవర్గ అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.రైతులు 2026 రబీలో పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలనీ కోరారు.శనగ పంటకు గిట్టుబాటు ధర 5875 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కంది,మొక్క జొన్న ,వేరుశనగ,తెల్ల కుశం వంటి పంటలకు కూడా ప్రభుత్వం అధికారికంగా గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అసెంబ్లీలో రైతుల పక్షాన తమ వాణీ వినిపించాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆంజనేయులు స్వామి,నరసింహా రెడ్డి, రామాంజనేయ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,శ్రీనాథ్,అనంత శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు అన్నదానం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డా. ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదానం చేశారు. శ్రీ స్వామి దయానంద సరస్వతి ఆశ్రమంలో విద్యార్థులకు ఆదివారం అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు ఓ ప్రభుత్వ ఉన్నతాధికారిని ఈ అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించారు. విద్యార్థులకు అన్నదానం, అలాగే అవగాహన కార్యక్రమాన్ని నిర్మలమురళి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు స్వామి సత్యాత్మానంద, చక్రపాణి, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఛాంపియన్స్ గా తాడిపత్రి ఆర్.డి.టి సబ్ సెంటర్ జట్టు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** రూరల్ క్రికెట్ లీగ్ లో తాడిపత్రి ఆర్.డి.టి సబ్ సెంటర్ జట్టు ఛాంపియన్స్ గా నిలిచింది. అనంతపురంలో నిన్న జరిగిన ఆర్ డి టి క్రికెట్ స్టేడియంలో తాడిపత్రి జట్టు మరియు ఏఎస్వి అనంతపురం జట్టు హోరా హోరీగా తలపడ్డాయి.మొదట టాస్ గెలిచి తాడిపత్రి జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. తాడిపత్రి జట్టు 40 ఓవర్లు పూర్తయ్యేసరికి 183 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయింది. అలాగే తాడిపత్రి జట్టులోని బురనుద్దిన్ 47 పరుగులు, అలాగే గౌతమ్ రెడ్డి 34 పరుగులు, లోక్ సాయి 30 పరుగులు సాధించాడు. ఏ ఎస్ వి అనంతపూర్ జట్టులోని బౌలర్ లలిత్ కిషోర్ రెండు వికెట్లు సాధించాడు. తర్వాత ఏ.ఎస్.వి అనంతపూర్ జట్టు 108 పరుగులకు ఆల్ అవుట్ కావడం జరిగింది.అనంతపురం జట్టులోని గోవర్ధన్ 34 పరుగులతో నాటట్టుగా నిలిచాడు. తాడిపత్రి జట్టులోని బౌలర్ గౌతమ్ రెడ్డి 3 వికెట్లు, ఆదిత్య కుమార్ రెడ్డి 2 వికెట్లు, గఫర్ 2 వికెట్లు ,అభిరామ్ 1 సాధించాడు. తాడిపత్రి జట్టు 75 పరుగులు తేడాతో విజయం సాధించింది.తాడిపత్రి జట్టులోని ప్లేయర్స్ టోర్నమెంట్ మొత్తానికి బురానుద్దీన్ 154 పరుగులు సాధించి బెస్ట్ బ్యాట్స్మెన్ గా అవార్డు సాధించాడు. అలాగే శ్రీశాంత్ టోర్నమెంట్ మొత్తానికి 11 వికెట్లు సాధించి బెస్ట్ బౌలర్ అవార్డు మరియు మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ అవార్డు కూడా సాధించాడు.టోర్నమెంట్ మొత్తానికి బెస్ట్ ఫీల్లర్ అవార్డు లోక్ సాయి సాధించాడు.తాడిపత్రి జట్టు ఛాంపియన్స్ గా నిలిచినందుకు తాడిపత్రి క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ, తాడిపత్రి ఆర్ డి టి ఏటిఎల్ లలిత , తాడిపత్రి సీనియర్ క్రీడాకారులు, పిల్లల తల్లిదండ్రులు, తాడిపత్రి ఆర్డిటి క్రికెట్ కోచ్ భార్గవ్ హర్షం వ్యక్తం చేశారు.

## సీసీ రోడ్డుకు భూమి పూజ చేస్తున్న మండల కన్వీనర్

### పాల బండ్ల శ్రీరామ్

**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాల వెంకటాపురం గ్రామంలో బండి జాడల మీదుగా కాలినడకన వెళ్లి వ్యవసాయ పనులు చేసుకుని రావడానికి రోడ్డు సౌకర్యం లేక అవస్థలు రైతులు పడుతున్నారు, అని ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు దృష్టికి ప్రజలు తీసుకెళ్లారు. అడిగిన వెంటనే కచ్చితంగా సి సి రోడ్డు వేయిస్తానని మాట ఇచ్చారు. మేరకు ఇచ్చిన హామీ ఆయన నెరవేర్చే దిశగా సిసి రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు ప్రభుత్వం నిధులను మంజూరు చేయించారు. రోడ్డు నిర్మాణ పనులు స్థానిక ఎమ్మెల్యే చెరువుతో నాణ్యత ప్రమాణాలతో శర వేగంగా కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో పాల్గొంటాపురం గ్రామ ప్రజలు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు.



## కేటీఎస్ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన

**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** రాయదుర్గం కేటీఎస్ డిగ్రీ కళాశాలలో 2004 -2007 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగానే విద్యార్థులు అందరూ కలిసి దాదాపుగా 3 లక్షల వ్యయంతో నిర్మించిన ఒక నూతన తరగతి గదిని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎస్ శ్రీనివాసులు గారు తర్వాత వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ , లెక్చరర్స్,బాబు, నారాయణ, గోవర్ధన్, పాండురంగ, పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.



## ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయం తరలింపును విరమించుకోవాలి

### దళిత సంఘాల నాయకులు డిమాండ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయంను సత్యసాయి జిల్లా హిందూపురం కు తరలింపు ప్రక్రియను విరమించుకోవాలని జిల్లా దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఆర్ఎంపీ అతిథి గృహంలో దళిత సంఘాల నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దులో ఉన్న కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో కాంగ్రెస్ ప్రభుత్వం 2011 సంవత్సరంలో కళ్యాణదుర్గంలో ఆర్ అండ్ బి డివిజన్ కార్యాలయాన్ని తీసుకొచ్చారన్నారు. అయితే ప్రస్తుతం ఈ కార్యాలయం హిందూపురంకు బదిలీ చేయడం సరికాదని దళిత సంఘాల నేతలు మండిపడ్డారు.కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబు, కాలువ శ్రీనివాసులుగారు తక్షణమే స్పందించి డివిజన్ కార్యాలయాన్ని యధావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుట్టుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందల రమేష్, ఎఫ్ ఆర్ పి ఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు హెచ్ అక్కులప్ప, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగి రాజు, చర్మకార సేవాసంఘం జిల్లా అధ్యక్షులు మల్లెల మల్లేష్, బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు నరేంద్ర, యస్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



# కస్తూర్బా గాంధీ స్కూల్లో 'మన్ కీ బాత్

**తాడిమర్రి మేజర్ న్యూస్ :** గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయములో ఆనందోత్సాహాలతో నిండిన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థినులకు "బాత్ కార్యక్రమం" వీక్షించే అవకాశం కల్పించి, ఆ కార్యక్రమంపై అవగాహన పెంపొందించేందుకు అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభమైన వెంటనే విద్యార్థినులు ఆసక్తిగా ప్రోగ్రామ్ను వీక్షించాయి. అందులో పొందుపరిచిన అంశాలు వారికి కొత్త ఆలోచనలను, స్ఫూర్తిని కలిగించాయి. కార్యక్రమం అనంతరం నిర్వహించిన క్విజ్ పోటీలో పిల్లలు చురుకుగా పాల్గొని తమ జ్ఞానాన్ని ప్రదర్శించారు. సరైన సమాధానాలు చెప్పిన వారికి బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు గోపాల్ రెడ్డి, పోతలయ్య, రామాంజనేయులు, కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చిన్న పార్థసారథి, మండల ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నరేష్ హాజరై విద్యార్థినులను అభినందించారు. వారు మాట్లాడుతూ, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో అవగాహన పెంపొందించడమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. మొత్తంగా ఈ కార్యక్రమం విద్యార్థినులకు జ్ఞానవంతమైన అనుభవంగా నిలిచింది. ఉపాధ్యాయులు, అతిథుల సహకారంతో విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరికీ స్ఫూర్తిదాయకంగా మారింది.













# రాజీవ్ చిల్డ్రన్స్ పార్క్ లో హ్యాపీ సండే



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** అనంతపురం నగర పాలక సంస్థ. కమిషనర్ ఆదేశాల మేరకు హ్యాపీ సండే ప్రతి నెల రెండవ, నాలుగవ ఆదివారం నిర్వహించు కార్యక్రమంలో భాగంగా ఉదయం రాజీవ్ చిల్డ్రన్ పార్క్, గాయత్రి మాత టెంపుల్ దగ్గర, హౌసింగ్ బోర్డ్ కాలనీ, అనంతపురం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. నగరపాలక సంస్థ హ్యాపీ సండే కార్యక్రమంలో భాగంగా ఉదయం ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగ, ఫిట్నెస్ సెషన్లు, కరాటే, టైక్వాండో ,కుర్చీలాట, తాడు లాగు ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మక చర్చలు కల్పించే విధముగా సంఘాల సభ్యులు, వారి కుటుంబ సభ్యులు, కార్పొరేషన్ అధికారులు సిబ్బంది అందరూ కూడా పాల్గొని హ్యాపీ సండే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు యండి షాకీర్ హుసేన్, చంద్ర శేఖర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుభాష్, అసిస్టెంట్ ఇంజనీర్ సుబ్బ రాయుడు, హార్టికల్చర్ ఏడి లక్ష్మయ్య, టి పి ఆర్ ఓ సుబ్బరాయుడు, సి యం యం కాటమయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్ లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.















## రంగస్వామి కుటుంబానికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పురస్కారం

**గుమ్మగట్ట,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం గోనబావికి చెందిన ప్రముఖ రంగస్థల కళాకారుడు రంగస్వామి, ఆయన కుమారులు చక్రవర్తి, రిహాన్స్, ఈశ్వర్లకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేవ పురస్కారం దక్కింది. అనంతపురంలో వాజపాయి, అద్వానీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, సోమిరెడ్డి, రిటైర్డ్ ఆర్ ఐ శివరామిరెడ్డి వీరి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆదివారం వీరిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా రంగస్థల కళకు సామాజిక సేవా కార్యక్రమాలకు తాను అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించిందని రంగస్వామి ఆనందం వ్యక్తం చేశారు.



## రాహుల్ గాంధీ దేశద్రోహ చర్యలకు పాల్పడుతున్నాడు.

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** రాహుల్ గాంధీ దేశద్రోహ చర్యలకు పాల్పడుతున్నాడని భారతీయ జనతా పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాడిపత్రి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆదిశేషు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. అయితే దేశ ప్రతిష్టలు దిగదారిచే విధంగా కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులు విదేశ ద్రోహ చర్యలకు పాల్పడుతూ ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఢిల్లీలో జరిగినటువంటి ఏఐ సదస్సులో దాదాపు వంద దేశాల ప్రతినిధులు, 20 మంది దేశాధినేతలు, వేలాదిమంది గ్లోబల్ సీఈవోలు ఈ సమావేశానికి హాజరు కావడం జరిగింది. సదస్సు నిర్వహణలో ఉండగా కాంగ్రెస్ నాయకులు దొంగ ఐడియాల క్రియేట్ చేసుకుని సదస్సు లోనికి ప్రవేశించి అర్ధనగ్న ప్రదర్శన చేయడం చాలా దుర్మార్గమైన చర్య గా భావిస్తున్నామని తెలిపారు. ప్రపంచం వ్యాప్తంగా ప్రశంసిస్తుంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం దేశ ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. మోదీ ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. దేశ ప్రతిష్టను దిగజార్చు ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ ఉన్న రెండు రాష్ట్రాల్లో కూడా అధికారం కోల్పోయి ప్రజల చేత ఛీ కొట్టించుకునే స్థాయికి దిగజారి పోతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓబిరెడ్డి మైనార్టీ మోర్చా జిల్లా కార్యదర్శి జమాల్ వలి,పట్టణ యువ మోర్చా అధ్యక్షుడు మధు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా నేతలు



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :-** హిందూపురం మాజీ పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ ఆదివారం తాడిమర్రి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వీరభద్ర స్వామి దేవాలయం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైకాపా) నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని చిల్లకొండయ్యపల్లి గ్రామంలో గవ్వల ఆదెమ్మ, పార్నపల్లి సూర్యనారాయణ దంపతుల కుమారుడు సందీప్ కుమార్ వివాహ మహోత్సవానికి హాజరయ్యేందుకు మాధవ్ వెళ్తుండగా, మార్గమధ్యలో నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల కేంద్రం వీరభద్ర స్వామి దేవాలయం వద్ద స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నాయకులు గోరంట్ల మాధవ్‌కు పూలమాలలు వేసి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం కొంతసేపు రాజకీయ, సామాజిక అంశాలపై ముచ్చటించారు ఈ కార్యక్రమంలో మోదుగులకుంట కాటమయ్య, తాడిమర్రి రామాంజనేయులు, గురు, శివ, బాబా, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ధర్మతేజ



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :** మండలంలోని దురదకుంట మాజీ ఎంపీటీసీ దొణతిమ్మ చౌదరి ఆహ్వానం మేరకు బోయలపల్లి గ్రామంలో జరిగిన వారి చెల్లెలు భార్గవి వెడ్స్ మనోజ్ ల రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ, ఈ కార్యక్రమం లో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవి

### రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్



**గుడిబండ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి తో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీఠం వేసిన కూటమి ప్రభుత్వం సాధ్యం అని మడకశిర ఎమ్మెల్యే. టీటీడీ పాలక మండలి సభ్యులు. శ్రీ సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెస్ రాజు సతీమణి ఉమాదేవి పేర్కొన్నారు మండల కేంద్రమైన గుడిబండ లోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్ .తో పాటు మడకశిర ఎమ్మెల్యే సతీమణి ఉమాదేవి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల వర్తకుల సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోని ఆర్యవైశ్యులు. వర్తకుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సులభతరమైన అనుకూలమైన సంస్కరణను అమలు చేసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానికి దక్కిందని రాబోయే భవిష్యత్తులో రాష్ట్రంలోని ఆర్య వైశ్యులు వర్తకులు కూటమి ప్రభుత్వానికి అండదండలుగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు కోటా సత్యం కట్ట కిషోర్ ఆది ప్రశాంత్ బాబు గుడిబండ మండలం గుడిబండ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప నాయకులు కార్యకర్తలు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ జి విద్యాలయంలో కరాటే మాస్టర్ రఫీక్ అహ్మద్‌కు సంతాప సభ..

### శ్రద్ధాంజలి ఘటించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం ఎల్ ఆర్ జి విద్యాలయంలో సీనియర్ కరాటే మాస్టర్ రఫీక్ అహ్మద్‌కు సంతాప సభ నిర్వహించారు. కరాటే మాస్టర్లు, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఆయన అకాలమరణంపై అందరూ తీవ్ర దుఃఖం వ్యక్తం చేశారు. రఫీక్ అహ్మద్ ఎల్ ఆర్ జి విద్యాలయంలో గత 20 సంవత్సరాలుగా కరాటే శిక్షణ అందిస్తూ విద్యార్థుల్లో డిసిప్లిన్, ఆత్మవిశ్వాసాన్ని నింపారు. జాతీయ స్థాయి పోటీల్లో విద్యాలయానికి అనేక అవార్డులు తెచ్చిపెట్టిన ఆయన, పెంకాక్ సి లాట్, జూడో వంటి క్రీడల్లో కూడా మార్గదర్శిగా నిలిచారు. ఆరోగ్య సమస్యలతో ఆయన ఆకస్మికంగా మరణించారు. సభలో మాట్లాడిన విద్యాలయ హెచ్ ఎం సుధా"రఫీక్ సార్ మాకు కేవలం మాస్టర్ కాదు, కుటుంబ సభ్యుడు. విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తిని రేకెత్తించిన ఆయన సేవలు మరవలేము" అని తెలిపారు. కరాటే మాస్టర్"ఆయన శిక్షణతో ఎన్నో మంది విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు చేరారు. కరాటే మాస్టర్ షేక్షావలి మాట్లాడుతూ ఆయన లేని లోటు ఖాళీ భర్తీ అవ్వదు" అని అన్నారు. ఆయన విద్యార్థులు, "మా గురువు ఎలాంటి కష్టాలు వచ్చినా ఎదుర్కొని ముందుకు సాగమని నేర్పారు. ఆయన జ్ఞాపకాలు మాతో ఉంటాయి" అంటూ శ్రద్ధాంజలి అర్పించారు. సభలో అందరూ మూడు నిమిషాల నిశ్శబ్దంగా నిలబడి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. సీనియర్ కరాటే విద్యార్థులు రఫీక్ అహ్మద్ పేరిట భవిష్యత్తులో కరాటే టోర్నీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఆయన కుమారుడు అనీస్ మాట్లాడుతూ తన తండ్రి ఆశయాలు అడుగుజాడలు నడుస్తానని తండ్రిగాను మాస్టర్ గా మాకు ఎన్నో నేర్పారు అన్నారు, విమల్ మాట్లాడుతూ మాస్టర్ నేర్పించిన క్రమశిక్షణను, సమయపాలనను గుర్తుచేసుకున్నారు, పదవ తరగతి విద్యార్థులకు సర్టిఫికెట్ ఫైల్స్ ను అందించిన సీనియర్ కరాటే మాస్టర్లు , హిందూపురం క్రీడా వర్గాలు కూడా ఈ సందర్భంగా శ్రద్ధాంజలి తెలిపాయి. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు శ్రీనాథ్, రియాజ్ భాష, ఖాన్ బాబా ఫక్రుద్దీన్, ప్రవీణ్ కుమార్, జనార్దన్ రెడ్డి,విమల్, దీపక్, హరి, గంగాధర్, రామంజి,సాదిక్, విద్యార్థులు భార్గవ్, ఆఫీఫా , దరుణ్, దుర్గా విద్యాలయ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వాంతులు,విరోచనాలతో ఆసుపత్రికి చేరిన సోదనపల్లి వాసులు

### బాధితులను పరామర్శించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం సోదనపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు వాంతులు, విరేచనాలతో దాదాపు 8 మంది అస్వస్థతకు గురై శింగనమల సీహెచ్ సీ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. గత రెండు రోజుల నుండి పలువురికి తీవ్రమైన అనారోగ్యంతో వాంతులు,విరేచనాలతో బాధపడుతున్నారు. వారందరికి శింగనమల ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం అందిస్తున్నారు. బాధితులంతా తమకు ఇంత అనారోగ్యానికి కారణం తాము తాగే తాగునీరునే కారణం అని తెలియజేస్తున్నారు. దీంతో పంచాయితీ సెక్రటరీ మరియు సర్పంచ్ కూటమి నాయకులు గ్రామంలోని వాటర్ ట్యాంకును శుభ్రపరచడంతో పాటు ఎన్టీఆర్ సుజల ప్రవంతి నీటిని కూడా శాంపిల్స్ తీసుకుని పరీక్షల నిమిత్తం పంపించినట్లు తెలియజేశారు. విషయం తెలుసుకున్న వెంటనే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు అధికారులు అప్రమత్తమయ్యారు. ఎమ్మెల్యే సూచనలతో పంచాయతీ సిబ్బంది గ్రామాన్ని సందర్శించి పంచాయతీ ట్యాంక్ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి నమూనాలను సేకరించారు. అదేవిధంగా ఆర్.ఓ ప్లాంట్ నుంచి కూడా నీటి నమూనాలు తీసుకుని ప్రయోగశాలకు పరీక్షల కోసం పంపించారు. గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టి తాగునీటి సరఫరా వ్యవస్థను సమగ్రంగా పరిశీలిస్తున్నారు. శింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. వైద్యుల సమాచారం ప్రకారం ప్రస్తుతం బాధితుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఎటువంటి ప్రమాదం లేదని తెలిపారు. గ్రామ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మరియు అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అపోహలు నమ్మకుండా అధికారులకు సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కాయల అనిల్ కుమార్ యాదవ్,సీనియర్ నాయకులు చాకలి వెంకటేష్ , దాసరి గంగాధర,బీసీ సెల్ నియోజవర్గ అధ్యక్షుడు బెస్త నారాయణస్వామి,తెలుగు యువత మండల అధ్యక్షుడు కాయల సురేష్ యాదవ్, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి డీలర్ మసూద్ వలి, ఐ టిడిపి మునీంద్ర,బూత్ కన్వీనర్ బాబావలి, గొల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## వివాహశుభకార్యములో 1980-81 పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**కూడేరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కరుట్లపల్లి గ్రామం హై స్కూల్ యందు విద్యను అభ్యసించిన పూర్వపు విద్యార్థులు 1980-81 సంవత్సరం ఆనాటి విద్యార్థులు చోళ సముద్రం గ్రామానికి చెందిన ఆర్టీవో డిపార్ట్మెంట్లో ప్రభుత్వ ఉద్యోగ విధులు నిర్వహిస్తున్న నాగభూషణం కుమారుని వివాహంలో అలనాటి పూర్వపు విద్యార్థులు దాదాపు 25 మంది దాకా వివాహంలో కలవడం జరిగిందని. కరుట్ల పల్లి,ఎం రామాంజనేయులు,చోళ సముద్రం నాగభూషణం విలేకరులకు తెలియజేశారు. 46సంవత్సరాలతరువాత, వివాహ శుభ కార్యమునందు కలయికతోఒకరినొకరు ప్రేమ ఆప్యాయతగా బాగుబోగులు గురించి, వారి వారి కుటుంబాల గురించి ఒకరినొకరు అడిగి తెలుసుకుని, అలనాటి చదువుకున్న వయసులో వారి తీపి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషముగా వివాహంలో పాల్గొన్నారు. చిన నాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని ఆనాటి ఉపాధ్యాయులను గుర్తుకు చేసుకున్నారు. 46 సంవత్సరాల తర్వాత ఇలా మేమంతా కలవడంఇది అంతా కూడామాపూర్వజన్మ సుకృతమని మా చిన్ననాటి స్నేహానికి నిదర్శనమని వారి సంతోషాన్ని వెలిబుచ్చారు. నాగభూషణం కొడుకు వివాహంలో పాల్గొనడం మరొకసారి పూర్వపు విద్యార్థులు అందరూ కలిసి కరుట్లపల్లి హై స్కూల్ యందు సమావేశం ఏర్పాటు చేసుకొని పాఠశాల అభివృద్ధి కోసం మా చేతనైన సహాయం చేయాలని వివాహ కార్యక్రమంలో సమావేశమై తీర్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కరుట్లపల్లి, ఎమ్ రామాంజనేయులు, పి వెంకటేశులు, నాగరాజు, ఎర్రి స్వామి,నాగభూషణం, ఎం ధనుంజయ, కే.నాగభూషణం, కే దామోదర, హెచ్ ఈశ్వరయ్య, పి శ్రీనివాసుల రెడ్డి, అక్కమ్మ, కే రామాంజనమ్మ,జయమ్మ, అనురాధ, శ్రీదేవి,భారతి, హేమలత తదితరులు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ముగిసిన అనంత బాలోత్సవం

### - విజేతలకు బహుమతులు అందజేసిన అతిథులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కేరింతలు, ఆనందాలు ఉల్లాసంగా ఉత్సాహంగా పిల్లలు ఆనంద హేలికి వేదికగా రెండు రోజుల పిల్లల పండుగ అనంత బాలోత్సవం-6 విజయవంతంగా ముగిసింది. ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల వేదిక పిల్లల పండుగ ఆదివారం దిగ్విజయంగా ముగిసింది. జిల్లా నలుమూలల నుంచి 8 వేల మంది పైబడి విద్యార్థులు హాజరై 48 విభాగాల్లో తమ కళా ప్రదర్శనలు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో ప్రధాన వేదికలుగా జానపద నృత్యం, క్లాసికల్ డ్యాన్స్, లఘునాటికలు, దేశభక్తి గీతాలాపనలు, ఏకపాత్రాభినయం, కథలు చెప్పడం, కోలాటం, విచిత్ర వేషధారణ, ఫ్యాన్సీ డ్రెస్, రైమ్స్ ఆలాపన, క్విజ్, వ్యాసరచన, కథా రచన, పద్యం భావం, చిత్రలేఖనం, కార్టూన్, వక్తృత్వం, కవితా రచన, బెస్ట్ ఫ్రం వేస్ట్, సైన్స్ ఎగ్జిబిషన్ విభాగాల్లో పిల్లలు చక్కటి ప్రదర్శనలు, ప్రతిభను కనబరిచారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో అలరించారు. మానవ సమాజానికి వృక్షాలు పెంచితేనే సురక్షితం అంటూ చేసిన ప్రదర్శనలు, మహిళా గృహ హింస, వివక్షపై కళా ప్రదర్శనలు కనువిందు చేశాయి. జాతీయ సమైక్యతను చాటుతూ చిన్నారులు చేసిన కళా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. బహుమతులు అందజేత బాలోత్సవంలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు సాయంత్రం బహుమతులను అందజేశారు. అనంత బాలోత్సవం కమిటీ చైర్మన్ ఎస్.షమీమ్ షఫీవుల్లా అధ్యక్షతన నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ఎస్కెయు రిజిస్ట్రార్ రమేష్ బాబు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బుకోఠారి, ఎస్ఎస్‌బిఎన్ కళాశాల కరస్పాండెంట్ నిర్మలమ్మ, లలితకళాపరిషత్ చైర్మన్ పద్మజ, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప, ఆర్ఎంఒ డాక్టర్ హేమలత, డాక్టర్ విశ్వనాథ్‌రెడ్డి, ఎస్ఎస్‌బిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ సరిత, అఫెక్స్ ఇంజినీర్ తిరుపాల్, ఎస్ఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ, ప్రయివేట్ పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారెడ్డి, ఎస్ఆర్ ఎడ్యుకేషన్




అధ్యక్షులు దీపక్ కిరణ్‌రెడ్డి, ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యదర్శి జయంతి, సిఎ హరిచంద్ర రామ తదితరులు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్కెయు రిజిస్ట్రార్ రమేష్ బాబు మాట్లాడుతూ అనంత బాలోత్సవం పిల్లల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి దోహదం చేస్తుందన్నారు. అనంత బాలోత్సవం కమిటీ చైర్మన్ షమీమ్ షఫీవుల్లా మాట్లాడుతూ అనంత బాలోత్సవం విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, యాజమాన్యాలకు అభినందనలు తెలిపారు. ఎస్ఎస్‌బిఎన్ కళాశాల కరస్పాండెంట్ నిర్మలమ్మ మాట్లాడుతూ అనంత బాలోత్సవం తమ కళాశాలలో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంత బాలోత్సవం కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి వి.సావిత్రి మాట్లాడుతూ అనంత బాలోత్సవం ఆరు సంవత్సరాలుగా విజయవంతంగా నిర్వహించడానికి జిల్లాలో దాతల సహకారం మరువలేనిది అన్నారు. సోషల్ వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా అనంత బాలోత్సవం కార్యక్రమాలు తాను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఎల్‌కెపి అధ్యక్షురాలు పద్మజ పిల్లలకు ఎంతో ఉపయోగపడుతున్న అనంత బాలోత్సవం కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా వెంకట సుబ్బయ్య, కత్తి విజయకుమార్, పట్నం శివ ప్రసాద్, మాస్టర్ వస్నూర్, హైమావతి, సాదుశేఖర్, రామగోవిందు, సుధాకర్, లక్ష్మీనారాయణ, అనంత బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి జిలాన్, సభ్యులు వి.కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య, రమణయ్య, లింగమయ్య, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.






## నేడు జేఎన్టీయూ ఏ లో ఐదు రోజుల

# వర్క్ షాప్ ప్రారంభం..

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న వీసీ ఆచార్య సుదర్శన్ రావు

అనంతపురం విద్య మేజర్ న్యూస్: జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలలోని ఈఈఈ విభాగంలో ఐదురోజుల "ఎనర్జీ కన్జర్వేషన్ అండ్ ఎనర్జీ ఎఫిషియన్సీ" (ఈసీఈఈ) వర్క్షా పును నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చెన్నారెడ్డి తెలిపారు. 23న ఉదయం 10 గంటలకు నిర్వహించే వర్క్షాప్నకు ముఖ్య అతిథిగా వీసీ సుదర్శనరావు, ఎన్ఆర్జీడీసీఏపీ లిమిటెడ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివశంకర్ నాయుడు, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ డైరెక్టర్ సుజాత హాజరవుతున్నారన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : మండల పరిషత్ సమావేశ భవనంలో ఆదివారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం.. కోరం లేక వాయిదా వేసినట్లు ఎంపీడీఓ దివాకర్ తెలిపారు. మండల సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు.. 14 మంది సభ్యుల కోరం ఉండాల్సి ఉండగా.... తగిన సంఖ్యలో ఎంపీటీసీలు సమావేశానికి రాకపోవడంతో.. వాయిదా వేసినట్లు ఆయన తెలియజేశారు.

## శ్రీ సిద్దేశ్వరుని హుండీ ఆదాయం 10 లక్షలు



అమరాపురం మేజర్ న్యూస్ ఫిబ్రవరి 22: మండల పరిధిలోని హేమావతి గ్రామంలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం భక్తులు సమర్పించిన కానుకలు గ్రామస్తులు, పోలీసు సిబ్బంది, పాత్రికేయుల సమక్షంలో శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపును ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్ , ఎండోమెంట్ అధికారి నరసింహారాజు, జూనియర్ సహాయకుడు సురేష్, ప్రధాన అర్చకులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి ఆలయ హుండీ లెక్కింపు ఉండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో నరసింహారాజు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవం సందర్భంగా ఆలయం హుండీ రూపాయలు 10 01013, ఆదాయము, మరియు ఒక గ్రామ్ 30 మిలి బంగారం వచ్చినట్లు ఈ ఓ నరసింహారాజు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు భక్తాదులు గ్రామస్తుల మధ్య సిద్దేశ్వర స్వామి ఆదాయపు హుండీ ఈ బ్రహ్మోత్సవం సందర్భంగా దేవాలయానికి అత్యధికంగా ఆదాయము వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు ప్రధాన అర్చకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వల్ల దేశ పరువు, ప్రతిష్టకు భంగం



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: ధర్మవరం బహుజన సమాజ్ పార్టీ ఇన్‌చార్జ్ వినయ్ కుమార్ విడుదల చేసిన ప్రకటనలో, 2026 ఫిబ్రవరి 20 మరియు 21 తేదీలలో నిర్వహించిన ఇండియా ఏ ఐ ఇంపాక్ట్ సమ్మిట్ దేశ గౌరవాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టిన సదస్సు అని పేర్కొన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు పాల్గొని తమ సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించడం భారతదేశ ప్రతిష్టను మరింత పెంచిందని తెలిపారు.అలాంటి అంతర్జాతీయ వేదికపై దేశ అభివృద్ధిని ప్రోత్సహించాల్సిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు ప్రవర్తించిన తీరు పూర్తిగా ఖండనీయం అని అన్నారు. దేశ పరువు ప్రతిష్టలను దెబ్బతీసే చర్యలు బట్టలు విప్పి అర్ధనగ్న ప్రదర్శన ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. నిరసనలు తెలపడానికి చట్టబద్ధ మార్గాలు ఉన్నప్పటికీ, దేశ గౌరవాన్ని అవమానించే విధంగా వ్యవహరించడం అసంగతమని స్పష్టం చేశారు.అదనంగా, కాంగ్రెస్ పార్టీ విధానాలు మరియు ప్రవర్తన దేశ ప్రయోజనాలకు హానికరంగా మారుతున్నాయని విమర్శించారు. దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రజలు ఆ పార్టీని తిరస్కరించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చర్యలు దేశానికి ముప్పుగా మారుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వంపై కూడా తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తూ, ముఖ్యంగా రాహుల్ గాంధీ నాయకత్వం అసమర్ధంగా ఉందని పేర్కొన్నారు. అభివృద్ధి, సాంకేతిక ప్రగతి, యువత భవిష్యత్తు కోసం ప్రజలు చైతన్యంతో నిర్ణయం తీసుకోవాలని,దేశ ప్రయోజనాలను కాపాడే శక్తులకు మద్దతు ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేశారు.

## సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా

# మానసిక ఉల్లాసం

### - మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య






ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసం ఉంటే సంతోషకరమైన జీవితం లభిస్తుందని మునిసిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పట్టణంలోని 5 వ సచివాలయం వద్ద గల శివానగర్ పార్కు నందు ప్రభుత్వ వారి ఉత్తర్వులు మేరకు హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ హ్యాపీ సండే కార్యక్రమాల్లో సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా యోగా కరాటే వివిధ రకమైన పాటలు, నాట్యాలు, భరతనాట్యం లాంటి కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ కూడా మున్సిపల్ కమిషనర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిఓ భాస్కర్ రాయల్, సచివాలయ సిబ్బంది, వార్డు ప్రజలు, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి

### నగరంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి నివాళులు



అనంతపురం, మేజర్ న్యూస్ ఫిబ్రవరి 22: నగరంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న తొలి స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతిని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నగరంలోని టవర్ క్లాక్ నుంచి ఆర్ట్స్ కళాశాల ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం వరకు భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ స్వాతంత్ర సమరయోధుల ఆకృతులతో భారీ ఎత్తున నినాదాలు చేస్తూ నగరంలో ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా వియ్యాలవాడ నరసింహారెడ్డి తొలి స్వాతంత్ర సమరయోధుడుగా దేశంలోనే పెద్ద ఎత్తున ప్రత్యేకతను చాటుకున్నారని తెలియజేశారు. ఆంగ్లేయుల కు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు నరేష్ కుమార్ రెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టలో మెట్టు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం గౌనూర్ గ్రామంలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆదివారం హాజరయ్యారు. గ్రామానికి చెందిన నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఎం సి హెచ్, రాజ్ కుమార్, జిల్లా పంచాయతీరాజ్ విభాగ జనరల్ సెక్రెటరీ నేమకల్లు సర్పంచ్ పరమేశ్వర్, జిల్లా బీసీ సెల్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ రామాంజనేయులు, మండల వైస్ ఎంపీపీ కందేపల్లి రమేష్, మండల నాయకులు కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి అభిమానులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు హాజరయ్యారు.

## వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



తాడిపత్రి మేజర్ న్యూస్: గుత్తి పట్టణంలోని స్పందన ఫంక్షన్ హాల్ లో ఆదివారం యాడికి మండల వైఎస్ఆర్సిపి నాయకులు, మాజీ జడ్పిటిసి వెంకట్రామిరెడ్డి కుమారుడు వివాహానికి తాడిపత్రి వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన తో పాటు అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాయి భవ్య సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని





కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ తలారి ఎర్రిస్వామి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో కొత్తగా సాయి భవ్య సూపర్ మార్కెట్ ను నిర్మించారు. మాజీ ఎంపీపీ తలారి ఎర్రి స్వామి ఆహ్వానం మేరకు మన స్థానిక శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు, బిగ్ బాస్ శ్వేతా వర్మలు, టీడీపీ సీనియర్ నాయకుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం డి ఎస్ పంటలతో రైతులకు లాభదాయకం

మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మణుర్ పంచాయతీ ఉప్పిడిపల్లి గ్రామం లో ఆదివారం ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న రైతు హరీష్ ఒక ఎకరా పొలం లో పిఎండిఎస్ పద్ధతిలో భాగంగా 18 రకాల విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి విత్తనాలను ఘనజీవామృతంతో కలిపి చల్లారు. ఈ కార్యక్రమంలో రైతు హరీష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 100 పంచాయతీల్లో ఒకేరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రచ్చబండ కార్యక్రమం



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వైకాపా అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య సూచనలతో కంబదూరు పంచాయతీతో పాటు 100 పంచాయతీల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వైసీపీ నాయకులు స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను లేవనెత్తి తీర్మానాలు చేశారు. కంబదూరులో రచ్చబండ కార్యక్రమాన్ని వైసీపీ పట్టణ కన్వీనర్ వడ్డే వెంకటప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యల గురించి తెలిపి పరిష్కరించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ అనుబంధ విభాగాల నాయకులు జిల్లా డాక్టర్ల విభాగం అధ్యక్షుడు డాక్టర్ బొమ్మయ్య, జిల్లా బూతు విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప, జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి అండేపల్లి గాజుల రామాంజినేయులు, మండల వైస్ ఎంపీపీ సోమశేఖర్, తాలూక ఆర్టీఐ విభాగం కన్వీనర్ కిరణ్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు దాదు,కోఆప్షన్ నెంబర్ ఫయాజ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లూరు వెంకటేశులు, ఒంటా రెడ్డిపల్లి వెంకటేశులు, రాయుడు, మండల ఎస్సీ సెల్ నాయకులు కొత్తపల్లి లింగమూర్తి, టౌన్ అనుబంధ విభాగాల నాయకులు ఒంటా రెడ్డిపల్లి హనుమంతు, మల్లి, రాజు, రవి, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన తెదేపా కన్వీనర్ వన్నారెడ్డి



కనేకల్లు, మేనేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రం రాయదుర్గం రోడ్డుకు గల నూతనంగా నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా కల్యాణ మండపాన్ని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఎర్రగుంట వన్నారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంకు కణేకల్ మండలం కణేకల్ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరయ్యారు. కణేకల్ మండలం కణేకల్ కొత్తపల్లి రోడ్డులో కొలువైన శ్రీ సాయి బాబా దేవాలయం నందు నూతన కల్యాణ మండపం ప్రారంభహోత్సవం కార్యక్రమంకు దేవాలయం కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు కణేకల్ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరయ్యారు. కణేకల్ మండలం అధ్యక్షులు వన్నారెడ్డి చేతుల మీదుగా సుముహూర్తంలో రిబ్బన్ కట్ చేసి శ్రీ షిరిడీ సాయి బాబ కల్యాణ మండపం ను ప్రారంభించారు. సందర్భంగా షిరిడి సాయిబాబా ప్రత్యేక పూజ నిర్వహించి వివిధ హోమాన్ని నిర్వహించి ప్రారంభించారు ప్రారంభించారు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమాలను చేసి మాజీ మండల కన్వీనర్ లాలెప్ప, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనందరాజులు, మాజీ మేజర్ పంచాయతీ సర్పంచ్ పక్కృద్దీన్ కలేకుర్తి సుదర్శన్ గరికపాటి బసవరాజు బాయినేని ఆది, గనిగేర గోపాల్ రెడ్డి కణేకల్ వడియార్ చెరువు అధ్యక్షులు బి టి రమేష్, పలు ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## చేనేత పరిశ్రమను ఆదుకునేంత వరకు మా పోరాటాలు ఆగవు

### - చేనేత కార్మిక సంఘం నాయకులు




శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: చేనేత పరిశ్రమను ఆదుకునేంతవరకు మా పోరాటాలు ఆగవు అని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకై చలో మంగళగిరి చేనేత గర్జన కార్యక్రమంలో ఆదివారం మంగళగిరిలో ధర్మవరం నియోజకవర్గ తరపున అధిక సంఖ్యలో చేనేత కార్మిక సంఘం నాయకులు, కార్మికులు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా మంగళగిరిలో వేలాదిమంది చేనేత నాయకులు, కార్మికులు నిర్వహించిన ర్యాలీలో తాము కూడా పాల్గొని తమవంతుగా చేనేతకు మద్దతు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మా చేనేత ఐక్యతను తెలుపుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వినతి పత్రాన్ని ఇవ్వడం కూడా జరిగిందని తెలిపారు. ప్రభుత్వం మా డిమాండ్లను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలను కొనసాగిస్తామని వారు తెలిపారు. మొత్తం 18 భాగస్వామి సంఘాలు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. చేనేతల డిమాండ్ సాధనకై ఈ మహా ప్రదర్శన నిర్వహించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ 50 లక్షల 65 వేల కోట్లతో చేనేత రంగానికి 25 వేల కోట్లు కేటాయించాలని, సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించవలసిన 23 కోట్లు బకాయిలను వెంటనే చెల్లించాలని, చేనేతలకు 200 యూనిట్లు విద్యుత్ ఉచిత పథకాన్ని వెంటనే అమలుపరచాలని, సహకార సంఘాలకు ఉన్న రుణాలను రద్దు చేయాలని, రైతులకు ఇచ్చిన విధంగా చేనేతలకు కూడా రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలని, ఆకలి చావులతో ఆత్మహత్యలతో మృతి చెందిన చేనేత కార్మిక కుటుంబాలకు పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గం తో పాటు శ్రీ సత్య సాయి జిల్లా చేనేత కార్మిక సంఘం నాయకులు చేనేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి మించిన సంపద లేదు

### - రవికాంత్ రమణ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్, రవికాంత్ క్యాటరర్స్ రమణ సౌజన్యంతో ప్రాథమిక పాఠశాలలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది రోగగ్రస్తులకు వైద్యం చేశారు. ఈ సందర్భంగా రవికాంత్ రమణ మాట్లాడుతూ ఆరోగ్యానికి మించిన సంపద లేదన్నారు. చికిత్స అనంతరం మందులు అందజేశారు .ఇందులో నేత్ర వైద్యులు చికిత్సలు నిర్వహించి వందమందికి అద్దాలు అందజేశారు. వీరందరికీ ఉచితంగా రవికాంతరమణ మందులు అద్దాలు అందజేశారు. ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన నాగరాజు, జనరల్ సర్జన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాజశేఖర్ స్వరూప్ ,గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్. శ్వేత మరియు మదన్ ఐ హాస్పిటల్ డాక్టర్ ఎస్.మదన్మోహన్ రెడ్డి. తదితర వైద్యులు ఆదివారం సాయంత్రం వరకు రోగుల కు వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు కేశన్న,మండల టిడిపి కన్వీనర్ లక్ష్మీనారాయణ, అశోక్ కుమార్, ఎస్ నారాయణస్వామి, ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు నాగేంద్ర, సూర్యనారాయణ రావు, ప్రభాకర్ ,శివకుమార్, సత్యనారాయణ, శ్రీనివాసులు, రామ్మోహన్, మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

# 179వ వర్ధంతి వేడుకలు

**– పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఆలయ చైర్మన్ బాణా**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179 వ వర్ధంతి వేడుకలు రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్లోఉన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి వర్ధంతి సందర్భంగా రెడ్డి సేవాసంఘం నాయకులతో కలిసి పెద్దలు ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ సెక్రెటరీ, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలితరం స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ఆయన సేవలను కొనియాడారు. అప్పట్లో బ్రిటీష్ వారిని ఎదిరించేందుకు తన ప్రాణాలను సైతం లెక్కచేయలేదని అలాంటి వీరుని విగ్రహాన్ని మన తాడపత్రి పట్టణంలో ఏర్పాటు చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన విగ్రహాన్ని చూసిన భావితరాల వారికి ఆయన చరిత్రను వివరించి ఆయన చేసిన పోరాటాలు త్యాగాలు మన భావితరాలకు తెలిసేలా చేయవచ్చున్నారు. అలాంటి మహానుభావుల అడుగుజాడల్లో నేటి యువత పయనించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, రెడ్డి సంఘం పెద్దలు, సోదరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగి బోయ రవిపై

# దాడి కేసు..

రాజి కావాలని తీవ్ర ఒత్తిడి..?

ససేమీరా అంటున్న బోయ వాల్మీకి ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు..

న్యాయం జరగని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనకు సిద్ధం..

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** అనంతపురం మూడవ సచివాలయం అడ్మిన్ బోయ రవి ని తాను చెప్పిన వారి పేరు మీద అక్రమ మార్గంలో ఇతరుల ఆస్తి టైటిల్ ట్రాన్స్ఫర్ చేయాలని ఒత్తిడి చేస్తూ.. ట్రాప్ చేసి బ్లాక్మెయిలింగ్ కి పాల్పడుతూ.. చివరికి దాడి సైతం చేసిన కేసులో అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కేసుకు సంబంధించి నిందితుడు ఎర్రి స్వామి తో రాజి కుదుర్చుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని కొందరు బయట వ్యక్తులు బోయ రవిని ఒత్తిడి చేయడంతో




పాటు పరోక్ష హెచ్చరిక సైతం చేసినట్లు బాధితుడు బోయ రవి వాపోయాడు. అయితే బోయ రవికి వాల్మీకి బోయ ఉద్యోగుల అసోసియేషన్ నాయకులు అండగా నిలిచారు. రాజి అయ్యే ప్రసక్తే లేదని, ఓ ప్రభుత్వ ఉద్యోగి పై బయట వ్యక్తి దాడికి పాల్పడితే.. తామెందుకు రాజీ కావాలని వారు ప్రశ్నిస్తున్నారు. బోయ రవికి న్యాయం జరగని పక్షంలో ఈ అంశాన్ని రాష్ట్రవ్యాప్త ఆందోళనగా చేపడతామని బోయ వాల్మీకి ఉద్యోగుల సంఘం నాయకులు స్పష్టం చేశారు.